మూడవ పేజీ తరువాయి

### వైకాపా ప్రభుత్వ నిర్వాహకం

# డైట్ బిల్లులు నిల్

వారి వారి ఇండ్ల నుంచే సబ్బులు 'శ్యాంపులు తల నూనెలు తెచ్చుకోవడం జరుగుతుంది దాంతో విద్యార్థుల తల్లిదండ్రులు కాస్మొటీస్ కు కూడా పైకం ఇవ్వటం లేదని తమని ప్రశ్నిస్తున్నారని వార్డెన్లు వాపోతున్నారు ఇట్టి పరిస్థితుల్లో హాస్టల్స్ కు అడ్మిషన్లు కూడా అంతంతమాత్రంగానే వస్తున్నాయని వార్డెన్లు వాపోతున్నారు ఇక విద్యుత్ బకాయిలు 2023 ఏప్రిల్ నుంచి చెల్లించాల్సి ఉందని తెలుస్తోంది దాంతో విద్యుత్ శాఖ అధికారుల వత్తిడి మరో ప్రక్కన ఉందని వారంటున్నారు. ఇదిఇలాఉండగా కొన్ని వసతి గృహాలు అద్దె భవనాలో నడుస్తున్నాయి అయితే ఆ భవనాల్లో వసతుల లేమితో కున్నారిల్లు తున్నారు కొన్ని గ్రామానికి దూరంగా ఉండటం మూలనగా ఎండ అయిన వానైన కిలో మీటర్ దూరం బడికి నడిచి రవలసిందే మరికొన్ని చోట్ల బాత్ రూములు టాయిలెట్స్ విద్యార్థుల సంఖ్యకు సరిపడలేక పోవటం తో భహిరభూమికి బయటికి పంపాల్సిన పరిస్థితి కాకుండా విద్యార్థులు పడుకునే స్థలం లేక నీటివసతి లేక విద్యార్థులు కున్నారిల్లు తున్నారని తెలుస్తుంది. పట్టణం లోని కొంగలవీడు రోడ్ లో ని బీసీ బాలుర వసతి గృహం మెంటేన్స్ లేక శిథిలావస్థకు చేరి కూలి పోయింది ఆ వసతి గృహాన్ని వివేకానంద కాలనీలోని ఒక అద్దె భవనం లోకి మార్చారు పట్టణం లోని నంద్యాల రోడ్ లో గల ఎస్సి బాలికల హాస్టల్ ప్రహరీ గోడ కూలెందు కు సిద్ధంగా ఉంది 60 మంది బోర్డర్స్ ఉంటే ఒక టాయిలెట్ ఒక బాత్ రూమ్మంటేసరి పోతుందా యని ఎస్ ఎఫ్ ఐ స్టూడెన్స్ ప్రశ్నిస్తున్నారు. అన్ని వసతి గృహాల్లో విద్యార్థుల కు వలసిన మౌలిక సౌకర్యాలు కల్పించాలని ఎస్ ఎఫ్ ఐ డిమాండ్ చేస్తుంది.

# ఉభయుల అవినీతిపై బహిరంగ చర్చకు సిద్ధమా?

సాయిబాబా సోమవారం స్థానిక తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో విలేకరుల సమావేశంలో సాయిబాబా మాట్లాడుతూ రెచ్చగొట్టడం,కులాల మధ్య తగవులు పెట్టడం,కబ్జాలు చేయటం మీ వైసీపీ నాయకులకు అలవాటు గాని తెలుగుదేశం నాయకులకు ఆ పని తెలియదని అన్నారు. గురువింద గింజ, అక్కడ ఉన్న నలుపు ఎరగనట్లు మీరు నన్ను విమర్శిస్తే మీ గురించి లక్ష90 రకాలుగా విమర్శించే స్థాయి నాకున్నదన్నారు.నా రాజకీయ జీవితంలో అక్రమాలు దుర్మార్గాలు అవినీతి చేసి తోటి సామాజిక వర్గం వారిని ఇబ్బందులకు గురి చేసినట్లు మీరు మాట్లాడారు,మీరు ఉద్యోగ విరమణ చేసి రాజకీయాలలోనికి వచ్చి న మీరు,నా రాజకీయ జీవితంలో మీ రాజకీయ జీవితం సగం కూడా లేదని సాయిబాబా విమర్శించారు.నా అక్రమాలపై,నేను చేసిన దందాలపై భట్టిప్రోలు నడిబొట్టులోని రథం సెంటర్ వద్ద బహిరంగ చర్చకు సిద్ధమా అని సాయిబాబా పేర్కొన్నారు.వేమూరు నియోజకవర్గంలో తెలుగుదేశం పార్టీ రాజు లాగా వ్యవహరిస్తున్నదన్నారు.మచ్చలేని నాయకుడు రెండుసార్లు ఎమ్మెల్యేగా మంత్రిగా చేసిన వ్యక్తి నక్కా ఆనందబాబు అని అటువంటి వ్యక్తి సారథ్యంలో ప్రతి తెలుగుదేశం నాయకుడు మచ్చలేని వ్యక్తులేనని సాయిబాబా తెలిపారు. నేను ప్రెస్ మీట్ కింగ్ అని మీరు మాట్లాడటం సమంజసంగా ఉందన్నారు.నాలో ఆ సరుకు ఉంది కాబట్టే ప్రెస్ మీట్ లు పెడుతున్నాను.అమ్మవారి దేవస్థానంలో అక్రమాలు జరిగాయని మీరన్న దానిపై మీరు నిరూపించగలిగితే నేను దేనికైనా సిద్ధమని సాయిబాబా చాలెంజ్ విసిరారు. పద్దానుగేండ్లు ముఖ్యమంత్రి,పదేళ్లు ప్రతిపక్ష నేతగా, మచ్చలేని నాయకుడిగా ఉన్న చంద్రబాబు నాయుడును విమర్శించే స్థాయి నీకు ఉన్నదా అశోక్ బాబు గారు. మీ నాయకుడు జగన్ రెడ్డి మీద 307 సెక్షన్ మీద రఘురామకృష్ణంరాజు కేసు పెడితే నీకు తప్పనిపించిందా,గత ఆరు సంవత్సరాల క్రితం చంద్రబాబు నాయుడు కు సంబంధం లేని స్కిల్ కేసు పై కేసు పెట్టడం సక్రమంగా ఉందనిపించిందా మీకు. 2019లో మీ పార్టీ మోసపూరిత వాగ్దానాలు చేసి గద్దెనెక్కిన విషయం మర్చిపోయారా, మద్యపాన నిషేధం చేసి 2024లో ఓట్లు అడుగుతాను అన్న మీరు నిషేధించారా, సిపిఎస్ రద్దు చేస్తామని చెప్పి ఉద్యోగస్తులను మోసం చేయలేదా,తల్లికి వందనం ఎంతమంది పిల్లలు ఉంటే అం తమందికి 15000 ఇస్తానని చెప్పి, ఒక్కరికి ఇచ్చిన మాట అబద్ధమా!ఇవన్నీ మీ నాయకుడు జగన్ రెడ్డిని అడుగ గలరా, మీరు ఆయన గడపైనా దాటగలరా,నేను మా నాయకుడు చంద్రబాబు వద్దకు డైరెక్ట్ గా వెళ్లే స్వతంత్రం నాకుంది, మీ నాయకుడి దగ్గరికి వెళ్లే స్వతంత్రం మీకుందా అని సాయిబాబా ప్రశ్నించారు.గత నెల 29వ తేదీ అద్దేపల్లి లో నూతనంగా వైయస్సార్ విగ్రహం నెలకొల్పే విషయంలో మీరు ప్రజలను రెచ్చగొట్టి,తెలుగుదేశం పార్టీ కార్యాలయం మీదకు వచ్చే విధంగా ప్రేరేపించి,అందుకు మీరు సిద్ధమా సిద్ధమా అని పిలుపునిచ్చారు.మీ ఉడత ఊపులకు భయపడే వారు తెలుగుదేశం పార్టీ వారు కాదని గుర్తించాలని సాయిబాబా,అశోక బాబుకు తెలిపారు. మీరు ప్రకాశం జిల్లా కొండేపి లో,పల్నాడు ఏరియాలో మీరు ఏమేం చేశారో వేమూరు నియోజకవర్గ ప్రజలకు తెలుసన్నారు.కొండేపి ప్రజలు ఆ ప్రాంతంలో గ్రామాలకు మిమ్ములను రావద్దని వాల్ పోస్టులు కూడా వేసిన పరిస్థితులు మీకు తెలియదా అని సాయిబాబా తెలిపారు. తెలుగుదేశం కూటమి ప్రభుత్వం కొలువుదీరి 34 రోజులు,కానీ ఏదో అయిపోయింది పనులు జరగడం లేదని వై సీపీ నాయకులు గగ్గోలు పెట్టడం వింతగా ఉందన్నారు. 2019 ఎన్నికల తర్వాత మా నాయకుడు సంవత్సర కాలం పాటు ప్రభుత్వ పనితీరును గమనించారే గాని మీలాగా నెలరోజులకే తాటాకు చప్పుళ్ళు చేయటం చేయలేదన్నారు.అశోక్ బాబు గారు మీరు పెట్టిన ప్రెస్మీట్లో మీ ప్రక్కన కూర్చున్న వాళ్లే తెలుగుదేశం గేటు తీస్తే రావాలని వు వ్వెళ్ళూరారని, కానీ మా పార్టీ గేట్లు తీయలేదని అటువంటి వారి మాటలు నమ్మి లేనిపోని నిందలు వేయటం సరికాదని సాయిబాబు హితవు పలికారు.ఈ సమావేశంలో గ్రామ పార్టీ అధ్యక్షుడుకుక్కల వెంకటేశ్వరరావు,మండల పరిషత్ మాజీ ఉపాధ్యక్షులు యడ్ల జయశీలరావు,డొక్కు శ్రీనివాసరావు పలువురు నాయకులు కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.

# గిద్దలూరు ప్రాంతీయ వైద్య శాల నిర్మాణంలో అన్ని నాసిరకంగా నిర్మాణాలే

లోపాలను గుర్తించి నివ్వెరపోయారు కాకుండా 100 పడకల వైద్యశాలను కేవలం 40 పడకల వరకే కాంట్రాక్టర్ నిర్మాణం చేస్తే ఎట్లా స్వాధీనం చేసుకున్నారని తనికీ నాడే ఆగ్రహించి నాణ్యతా లోపాలపై ' హడావిడిగా 40 పడకల భవనాన్ని స్వాధీనం చేసుకోవటాన్నీ ప్రశ్నిస్తూ దీనిపై ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి సమగ్ర విచారణ జరిపిస్తామని జరిగిన అక్రమాలపై కఠిన చర్యలు తీసుకునేవిధంగా చూస్తామని ఇందులో ఎవరిని వదిలే ప్రసక్తి లేదని హెచ్చరించారు దాంతో కాంట్రాక్టర్ల చేసిన తప్పులను కప్పి పుచుకునేందుకు ప్యాచింగ్ పనులు మొదలెట్టాడు అయిన ప్యాచింగ్ పనులు స్పష్టంగా కనిపిస్తున్నాయి ఇదిలా ఉండగా వైద్యశాలకు నీటి సౌకర్యం కోసం వేసిన పైపు లైన్ భూమి పైనే వేయటం వలన శనివారంనాడు ఆపైపు లైన్ పగిలి నీరు సరఫరా ఆగి వైద్యశాలలో నీళ్లు లేక వైద్యులు పేషన్లు అవస్థలు పడ్డారు ఇట్లా ఎన్నోలోపాలున్నాయని విమర్శలు వినిపిస్తున్నాయి మరి వైద్య విధానపరిషత్ 'ప్రభుత్వ స్పందన ఎట్లా ఉంటుందో మరి?? వేచి చూడాల్సిందే!!



# స్మార్ట్‌గా దోచేస్తారు

వరకు ఆయా సంస్థలు ఫ్రీ అనే భ్రమలోనే చిన్నారులు, యువతను ఉంచుతున్నాయి. కొన్ని యాప్స్ మరో అడుగు ముందుకేసి గేమ్ ఆడండి- డబ్బులు గెలవండి అనే అఫర్లు ఇస్తాయి. ఈ నేపథ్యంలో చిన్నారులు, యువత తొలుత ఈ యాప్కు అలవాటు పడుతున్నారు. కొన్ని రోజుల తరువాత ఫ్రీ వెర్షన్ పోయి సమాచారం సైతం దోపిడీ అవుతుంది. అధికంగా ఆడాలన్నా... ఆట వస్తువులు కొనాలన్నా డబ్బులు చెల్లించాలంటూ ప్రొవెర్షన్ ఫోన్ స్క్రీన్ మీదకు తీసుకొస్తారు. అప్పటికే గేముకు బానినయినవారు డబ్బులు చెల్లించి గేమింగ్ యాప్ల ఉచ్చులో చిక్కుకుంటున్నారు. చిన్నారులు, యువత బ్యాంకు ఖాతాల్లో నగదు ఉండకపోవడంతో వారి తల్లిదండ్రుల ఫోన్లకు అబాద్ అయిన యూపీఐ (ఫోన్ ప్లే, గూగుల్పే, పేటీఎం) యాప్స్ నుంచి సులువుగా గేమింగ్ యాప్స్ కు నగదు బదిలీ చేస్తున్నారు. ఈ విషయం తెలియని పెద్ద వారు ఖాతాల్లో నగదు పోయినట్లు సైబర్ పోలీసు లకు ఫిర్యాదులిస్తున్న ఘటనలు ఇటీవల కాలంలోఎక్కువగా నమోదవుతున్నాయి.

జవ్యక్తిగత సమాచారం దోపిడీజ.... ఆన్లైన్లో గేమ్స్ లో అపరిచితులతో అడేటప్పుడు. జరిగే చాట్, గ్రూపు కాల్ ద్వారా ఫైబర్ నేరగాళ్లు మన ప్రొఫైల్ సేకరిస్తారు. అప్పుడప్పుడు జరిగే స్క్రీన్ షేరింగ్ ద్వారా బ్యాంకు ఖాతా, పాస్వర్డ్ వంటి వివరాలు తెలుసుకొని బ్యాంకు ఖాతాల నుంచి నగదు దోపిడీ చేస్తారు. మీ వ్యక్తిగత వివరాల ఆధారంగా ఇంటి అడ్రస్ తెలుసుకొని లాటరీ తగిలిందని.. నగదు చెల్లిస్తే రూ.కోట్లు మీ బ్యాంకు ఖాతాలకు

బదిలీ చేస్తామని నమ్మించి మోసానికి పాల్పడతారు. మీ గ్యాలరీలోని కుటుంబ సభ్యుల ఫోటోలు మార్ఫింగ్ చేసి బ్లాక్ మెయిల్ కు దిగుతారు. ఎవరిని ఆశ్రయించాలి. ఆన్లైన్ గేమింగ్లో చిక్కుకుని తమ బ్యాంకు ఖాతాల నుంచి నగదు పోగొట్టుకున్న బాధితులు వెంటనే స్థానిక పోలీస్ స్టేషన్లో సంప్రదించాలి. పరువు పోతుందని బాధపడుతూ కూర్చోకుండా పోలీసులకు జరిగిన సంఘటన వివరంగా తెలియ జేయాలి.

జఅత్యంత ప్రమాదంజ...... ఆన్లైన్ గేమ్స్ చిన్నారులు, యువత మానసిక స్థితిపై తీవ్ర ప్రభావం చూపుతున్నాయి. ఈ గేమ్స్ ఆడే వాళ్లకు విపరీతంగా కోపం వస్తుంది. ఏకాగ్రత కోల్పోతారు. చదువుపై శ్రద్ధ తగ్గిపోతుంది. నిత్యం ఏకాంతంగా ఉండాలని కోరుకుంటారు. నలుగురితో కలవరు. డిప్రెషన్ పెరిగిపోతుంది. శారీరక సమస్యలు తలెత్తుతాయి. ఇలాంటి వారిని సాధారణ స్థితికి తీసుకొచ్చేందుకు చాలా రోజులు పడుతుంది.

# గ్రామాల అభివృద్ధి కోసం పని చేస్తాను



చేగిరెడ్డి తులసమ్మ అధ్యక్షతన నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా గిద్దలూరు ఎమ్మెల్యే అశోక్ రెడ్డి పాల్గొని మాట్లాడుతూ గ్రామాలలో మంచినీటి సమస్య తక్షణమే పరిష్కరించాలని అధికారులను ఆదేశించారు. పార్టీలకతీతంగా పనిచేసి గ్రామాల అభివృద్ధి కోసం తాము నిరంతర కృషి చేస్తానని తెలిపారు. మనది వెనకబడిన ప్రాంతం అందరం కలిసి పనిచేద్దామని చెప్పారు. ప్రజల సమస్యల పరిష్కారానికి సత్వరమే పరిష్కారం చూపుతానని హామీ ఇచ్చారు. మండల పరిషత్ కోఆప్షన్ సభ్యులు సయ్యద్ సలీం ప్రభుత్వ వైద్యశాలలో బ్లడ్ బ్యాంక్ నిధి ఏర్పాటు చేయాలని ఎమ్మెల్యే దృష్టికి తీసుకురావడం జరిగింది. తక్షణమే వైద్యశాలలో సమావేశం ఏర్పాటు చేయాలని ఎమ్మెల్యే వైద్యులకు సూచించడం జరిగింది. చిన్నకంభం సర్పంచ్ రసూల్ గతంలో శాసనసభ్యులుగా ఉన్నప్పుడు కొంతమందికి పట్టాలు ఇచ్చారని అవి కార్యకర్తలు దాల్చలేదని ఎమ్మెల్యే అశోక్ రెడ్డి దృష్టికి తీసుకువచ్చారు. వెంటనే అందుకు సంబంధించిన పట్టాలని తీసుకుని తమను సంప్రదించాలని ఎమ్మెల్యే ఆదేశించడం జరిగింది. ఎంపీపీ తులసమ్మ మాట్లాడుతూ విద్యాశాఖ అధికారులు నిర్లక్ష్యం విడనాడి ప్రజాప్రతినిధులకు సమాచారము ఇవాళలన్నారు. బుక్స్ సంబంధిత కిడ్స్ ప్రభుత్వం అందజేసిన సమాచారం కూడా తమకు తెలియపరచలేదని కోరారు. అధికారుల తీరు మార్చుకోవాలని కోరారు. సమావేశం అనంతరం వ్యవసాయ శాఖ ఏ డి ఏ బాలాజీ నాయక్ సబ్సిడీపై విత్తనాలు రైతులకు ఎమ్మెల్యే చేతుల మీదుగా అందజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో జడ్పిటిసి కొత్తపల్లి జ్యోతి ఎంపీడీవో మస్తాన్ వలి సర్పంచులు ఎంపీటీసీలు అధికారులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

### నా భార్యకు ఏమైనా జరిగితే

# ఆసుపత్రి వైద్యులే బాధ్యులు











**కందుకూరు, పెన్ పవర్ జూలై 15**

తన భార్యకు ఏమైనా జరిగితే కందుకూరు ఏరియా ఆసుపత్రి వైద్యులే బాధ్యులని సి ఎస్ పురం మండలానికి చెందిన మూడు రోజుల క్రితం కందుకూరు ప్రభుత్వంలో వైద్య కోసం చేరిన రోగి భర్త కందుకూరి ఏరియా ఆసుపత్రి ముందు ధర్నాకు దిగారు. తన భార్యకు మూడు రోజుల క్రితం ఆపరేషన్ చేస్తానని చెయ్యకుండా ఆసుపత్రి వైద్యులు నిర్లక్ష్యం చేశారని, అందువలన తన భార్య ఆరోగ్యం విషమించిన తరుణంలో మెరుగైన వైద్యం కోసం ఒంగోలు రిమ్స్కు పంపారని రోగి భర్త ధర్నాకు దిగారు. ఇది తెలుసుకున్న పోలీసు వారు అతనిని అదుపులోకి తీసుకొని పోలీస్ స్టేషన్కు తరలించారు. ఏమైనా తనకు ఇబ్బంది కలిగితే ఆసుపత్రి వారి మీద ఫిర్యాదు చేయమని అతనికి సూచించారు.

# గ్రీవెన్స్‌కు 10 అర్జీలు

**కందుకూరు పెన్ పవర్, జూలై 15**



పట్టణంలోని పురపాలక సంఘ కార్యాలయమునందు సోమవారం నిర్వహించిన ప్రజా పిర్యాధుల / డయల్ యువర్ కమీషనరు కార్యక్రమము ద్వారా 10 అర్జీ వచ్చినట్లు మున్సిపల్ కమీషనరు కె.వి కృష్ణారెడ్డి తెలియజేశారు.ఈ కార్యక్రమములో అందరు సెక్షన్ హెడ్స్ పాల్గొన్నారు. ప్రతి సోమవారం కందుకూరు పురపాలక సంఘ కార్యాలయము కమీషనర్ వారి ఛాంబర్ నందు జరుగు ప్రజా పిర్యాధుల కార్యక్రమమును సద్వినియోగం చేసుకోవలసినదిగా మున్సిపల్ కమీషనరు కె.వి కృష్ణారెడ్డి పట్టణ ప్రజలకు తెలియజేశారు. పురపాలకసంఘ పారిశుధ్య వగైరా సమస్యలు కొరకు కార్యాలయ నెం:9177700267నకు ఫోన్ ద్వారా కూడా తెలియజేయవచ్చునని తెలిపారు.

# పథకం ప్రకారమే తనపై కుట్ర -సర్పంచ్ తాటిపర్తి వనజ

**సింగరాయకొండ పెన్ పవర్, జూలై 15**

పథకం ప్రకారమే గ్రామ పంచాయితీ సర్పంచ్ పై పని కట్టుకుని పంచాయితీ తోపాటు తాటి పర్తి కుటుంబాన్ని అప్రదిష్ట పాలు చేసేందుకు జరుగుతున్న కుట్ర లో భాగంగానే ప్రస్తుత పరిణామాలు అని గ్రామ పంచాయితీ సర్పంచ్, జిల్లా సర్పంచ్ ల సంఘం కార్యనిర్వహక అధ్యక్షురాలు తాటి పర్తి వనజ ఆగ్రహం వ్యక్తం చేశారు.సోమవారం సాయంత్రం గ్రామ పంచాయితీ కార్యాలయం లో సర్పంచ్, సభ్యులు ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆమె తన సహచర సభ్యులతో కలిసి పాల్గొన్నారు. ఈ సందర్భంగా సర్పంచ్ వనజ వివరిస్తూ సింగరాయకొండ గ్రామ పంచాయతీ కార్యాలయం లో వెలుగు చూసిన, చోటు చేసుకున్న అవినీతి పై సమగ్ర విచారణ జరిపి దోషుల పై చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ ని కోరానని వివరించారు. గ్రామ పంచాయితీ కార్యదర్శి జె. వి.రామకోటయ్య పై వచ్చిన అవినీతి ఆరోపణల పై జులై 6 న లిఖిత పూర్వకంగా ఫిర్యాదు చేసినా జిల్లా ఉన్నత అధికారులు యంత్రాంగం చర్యలు చేపట్టలేదని ఇప్పటికైనా చర్యలు తీసుకోవాలని నేడు కూడా కోరడం జరిగిందని వివరించారు. గ్రామ పంచాయితీ ని అప్రదిష్ట పాలు చేస్తున్న అధికారి సిబ్బంది పై సమగ్ర విచారణ జరిపి చర్యలు తీసుకోవాలని కోరానన్నారు. గ్రామ పంచాయితీ కార్యదర్శి కి ఎటువంటి దురుద్దేశం లేకపోతే విధులకు గెయిర్ హాజరు అయిన గుమాస్తా చిందూరి విజయ కృష్ణ పై వత్తిడి చేసి కార్యాలయ సమయం దాటిన తర్వాత రాత్రి సమయం లో గుమాస్తా గది తాళం తెరిచి రికార్డు తీసుకెళ్లాల్సిన పని ఏముంది? ఎవరి కళ్లల్లో ఆనందం చూడడానికి రికార్డు తీసుకెళ్లారు అని సర్పంచ్ ప్రశ్నించారు. జిల్లా పంచాయితీ అధికారి జూన్ 20 వతేదిన ఆదేశాలిస్తు 26 వ తేదీన నిబంధనల ప్రకారం పంచనామా నిర్వహించి గది తాళం తెరిచి రికార్డు స్వాధీనం



స్వాధీనం చేసుకోవాలని మెమో ఇచ్చినా దాన్ని పక్కన పెట్టిన కార్యదర్శి జులై 1 వ తేదీన పోలీస్ కి లెటర్ రాస్తూ జులై 6 న జరిగే పంచనామా కి హాజరు కావాలని కోరారని ఆమె వివరించారు. ఇది ఇలా ఉంటే ఈ నెల 5 వ తేదీన జిల్లా అధికారులకు గ్రామ పంచాయితీ లో చోటు చేసుకున్న అక్రమాలు, రికార్డు తస్కరణ, అవినీతి పై ఫిర్యాదు చేసి విచారణ చేపట్టాలని కోరినా పట్టించుకోకుండా పథకం ప్రకారం పంచాయితీ తో పాటు తమ కుటుంబాన్ని అప్రదిష్ట పాలు చేసేందుకు స్థానికంగా నేర చరిత్ర గల వ్యక్తులు ఇచ్చిన ఫిర్యాదు పై జిల్లా యంత్రాంగం స్పందించిన తీరు, చేపట్టిన విచారణ కక్ష సాధింపు చర్యలో భాగం అని సర్పంచ్ ఆరోపించారు. సర్పంచ్ ఇచ్చిన ఫిర్యాదు మేరకు గ్రామ పంచాయితీ కార్యాలయం లో గుమాస్తా గదికి భద్రత లేకుండా పోవడం తో తాళం వేసిన గదికి సర్పంచ్ గా తానొక తాళం వేయడం జరిగిందని ఆమె వివరించారు. డి పి ఓ విచారణ చేపట్టిన సందర్భంలో పంచాయితీ సర్పంచ్ కి సమాచారం ఇవ్వక పోవడానికి కారణం గురించి ఆగ్రహం వ్యక్తం చేసి సర్పంచ్ సమక్షంలో పంచానామా చేసి గది తాళం తెరిచి రికార్డు స్వాధీనం చేసుకోవాలని ఆదేశించినప్పటికి దాని తుంగలో తొక్కి మరుసటి రోజున కార్యదర్శి తన ఇస్తాను సారం పోలీస్, ఇతర శాఖల అధికారుల సమక్షంలో పంచనామా లేకుండా తాళం తేవడం ఏంటని ఆమె ప్రశ్నించారు. గ్రామ పంచాయతీ కార్యదర్శి చర్యల వెనుక ఉన్న రహస్యం ఏమిటి? దీని వెనుక ఉన్న హస్తం ఎవరిది? ఎవరి లబ్ధి కోసం చేశాడు? కేవలం మా కుటుంబాన్ని అప్రదిష్ట పాలు చేసేందుకు జరుగుచున్న కుట్రలో కార్యదర్శి ఎందుకు భాగస్వామి అయ్యాడు? వంటి ప్రశ్నల కు సమాధానం రావాలంటే పంచాయితీ కార్యదర్శి పై సమగ్ర విచారణ జరపాలని అవినీతి అక్రమాలకు పాల్పడిన వారి పై చర్యలు తీసుకోవాలని సర్పంచ్ వనజ డిమాండ్ చేశారు. గ్రామ పంచాయితీ భద్రత ప్రతిష్ఠ కాపాడేందుకు ఎంతవరకైనా వెళ్తానని, అన్ని ఏజెన్సీ ల గడప తడటానని న్యాయ పోరాటం తో నిజాన్ని నమ్మకాన్ని గెలిపించి ప్రజా సేవ చేసేందుకు ముందుకు వచ్చిన తాటి పర్తి కుటుంబం కేంద్రంగా జరిగే కుట్రను ఎండ గడతామని ఆమె స్పష్టం చేశారు. మీడియా సమావేశం లో ఉప సర్పంచ్ కరీ మూన్,సాబిదా, షాకిరా,కరీం, బషీరా బేగం, షకీలా, తదితరులు పాల్గొన్నారు.

## పొదిలిలో మోటారు సైకిళ్ళ దొంగ అరెస్ట్

### ఐదు మోటార్ సైకిళ్ళు స్వాధీనం







**పొదిలి, పెన్ పవర్ జూలై 15**

మోటార్ సైకిల్ దొంగలిస్తున్న ఒక వ్యక్తిని పొదిలి పోలీసులు సోమవారం నాడు అరెస్టు చేశారు అతని వద్ద నుండి దొంగలించిన ఐదు మోటర్ సైకిల్ ను కూడా పోలీసులు స్వాధీన పరుచుకున్నారు ఈ విషయాలను పొదిలి పోలీస్ స్టేషన్ ఆవరణలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో పొదిలి పోలీసు సర్కిల్ ఇన్స్పెక్టర్ డి మల్లికార్జున్ రావు వెల్లడించారు పట్టణంలో ఇళ్ల వద్ద అనుమానస్పదంగా ఎవరైనా సంచరిస్తుంటే అటువంటి సమాచారాన్ని తమకు అందించాలని సిఐ మల్లికార్జునరావు కోరారు అరెస్టు చేసిన నిందితుడిపై కేసు నమోదు చేయడం జరిగిందని స్థానిక కోర్టుకు హాజరు పరుస్తున్నట్లు సిఐ మల్లికార్జున రావు చెప్పారు సమావేశంలో పొదిలి పోలీసు సబ్ ఇన్స్పెక్టర్ జి కోటయ్య తో పాటు హెడ్ కానిస్టేబుల్ ప్రవీణ్ తదితరులు పాల్గొన్నారు.

## ఈనెల 17, 18వ తేదీల్లో జరిగే సిఐటియు జిల్లా శిక్షణ తరగతులను జయప్రదం చేయాలి

### జిల్లా సిఐటియు ప్రధాన కార్యదర్శి ఎం రమేష్



**పొదిలి , పెన్ పవర్ జూలై 15**

ఈనెల 17, 18వ తేదీల్లో పొదిలిలో జరగనున్న జిల్లా సిఐటియు శిక్షణ తరగతులను జయప్రదం చేయాలని జిల్లా సిఐటియు ప్రధాన కార్యదర్శి ఎం రమేష్ కోరారు సోమవారం నాడు ఆయన పొదిలిలో మాట్లాడుతూ ఈ శిక్షణ తరగతులకు సిఐటియు రాష్ట్ర అధ్యక్షులు ఏవి నాగేశ్వరరావు, సిఐటియు రాష్ట్ర కార్యదర్శి జే ఉమామహేశ్వరరావు హాజరుకానున్నారని రమేష్ తెలిపారు శిక్షణ తరగతులకు జిల్లాలోని సిఐటియు నాయకత్వంతో పాటు వివిధ రంగాల నుండి ప్రతినిధులు పాల్గొంటారని రమేష్ చెప్పారు ఈ కార్యక్రమాన్ని పూర్తిస్థాయిలో విజయవంతం జరిగేలా కృషి చేయాలని రమేష్ కోరారు

## స్వామివారిని దర్శించుకున్న ఎమ్మెల్యే నక్కా ఆనందబాబు, తదితరులు

**భట్టిప్రోలు పెన్ పవర్ జూలై 15**

2024 సార్వత్రిక ఎన్నికల్లో తెలుగుదేశం పార్టీ.జనసేన,బిజెపి పార్టీల కూటమిగా 164 సీట్ల భారీ విజయాన్ని సాధించిన సందర్భంగా సోమవారం కొల్లూరు మాజీ ఎంపీపీ డాక్టర్ కనకాల మధుసూదన్ ప్రసాద్ తిరుమలలో మొక్కులు చెల్లించుకున్నారు. కొల్లూరు లాక్ సెంటర్ వినాయకుడు గుడి నుండి తిరుమల తిరుపతి దేవస్థానం" వరకు తెలుగుదేశం పార్టీ రాష్ట్ర తెలుగు యువత అధికార ప్రతినిధి మరియు కొల్లూరు మండల మాజీ ఎంపీపీడా" కనగాల మధు గారి నాయకత్వంలో 14రోజులు 400 కిలోమీటర్లు మహా పాదయాత్ర పూర్తి చేసుకుని సోమవారం కలియుగ దేవమైన శ్రీ"వేంకటేశ్వర స్వామి వారిని వేమూరు నియోజకవర్గం శాసన సభ్యులు మాజీ మంత్రి వర్యులు నక్కా ఆనందబాబు రాష్ట్ర తెలుగు యువత అధికార ప్రతినిధి డా" కనగాల మధు సూదన ప్రసాద్ కుటుంబ సమేతంగా శ్రీవారిని దర్శించుకున్నారు.ఈ కార్యక్రమంలో సంగం డైరీ డైరెక్టర్ గుత్తికొండ జ్ఞానానంద భగవాన్ (బుజ్జి)బేతపూడి నాగ మనోహర్(డుంబు) తదితరులు తిరుమల- తిరుపతి వెంకటేశ్వరస్వామి వారిని దర్శించుకున్నారు.



## దోస్తీ ఫౌండేషన్ చైర్మన్ మహబూబ్ ఆధ్వర్యంలో విద్యార్థులకు నోటు పుస్తకాల పంపిణీ...

### దోస్తీ ఫౌండేషన్ సహకారం మరువలేనిది.ఆర్.ఐ.ఓ సైమన్ విక్టర్ బాబు..

**స్టాఫ్ రిపోర్టర్,పెన్ పవర్,ఒంగోలు, జులై,15**

దాతలు ఇచ్చిన సహకారాన్ని సద్వినియోగం చేసుకుని భవిష్యత్తులో ఉన్నత శిఖరాలు అధిరోహించాలని ఆర్ ఐ ఓ సైమన్ విక్టర్ బాబు పేర్కొన్నారు దోస్తీ ఫౌండేషన్ చైర్మన్ షేక్ మహబూబ్ ఆధ్వర్యంలో పీవీఆర్ ఇంటర్ జూనియర్ కళాశాలలో విద్యార్థులకు నోట్ పుస్తకాల పంపిణీ కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరై విద్యార్థులను ఉద్దేశించి ప్రసంగించారు.ప్రతి కార్యక్రమం ప్రభుత్వం వల్ల సాధ్యం కాదని స్వచ్ఛంద సంస్థల ద్వారా సహాయసకారాలు పొందుతున్నామని తెలిపారు.విద్యార్థులు దాతలు ఇచ్చిన నోట్ పుస్తకాలను సక్రమంగా వినియోగించుకొని చక్కగా చదువుకోవాలని ఆయన కోరారు.ఒంగోలు నగర అభివృద్ధి కమిటీ అధ్యక్షులు మారెళ్ళ సుబ్బారావు మాట్లాడుతూ దోస్తీ ఫౌండేషన్ ద్వారా గత రెండు సంవత్సరాలుగా అనేక సేవా కార్యక్రమాలు నిర్వహించారని పేదలకు అనాథలకు తన ఫౌండేషన్ ద్వారా సాకారం అందిచేసిన దోస్తీ ఫౌండేషన్ చైర్మన్ మహబూబ్ బాషా



అభినందనీయుడని పేర్కొన్నారు.ఈ కార్యక్రమానికి ప్రిన్సిపల్ తారకనాథ అధ్యక్షత వహించారు.ఈ కార్యక్రమంలో ఇంటర్మీడియట్ విద్యాధికారి ఐ




శ్రీనివాసరావు,ఒంగోలు నగరాభివృద్ధి కమిటీ అధ్యక్షుడు మారెళ్ళ సుబ్బారావు, మాజీ కౌన్సిలర్ తన్నీరు సురేష్,గొల్లపూడి రవి,జడ శ్రీనివాసరావు,నత్తల శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

## పొదిలిలో నీటి ఎద్దడి నివారణకు అధిక ప్రాధాన్యత

### పొదిలి మునిసిపల్ కమిషనర్ చంద్రశేఖర రెడ్డి



**పొదిలి, పెన్ పవర్ జూలై 15**

పొదిలి నగర పంచాయతీ పరిధిలో ప్రజలకు నీటి సమస్య లేకుండా చేసేందుకు అవసరమైన అన్ని చర్యలు తీసుకుంటున్నామని పొదిలి మునిసిపల్ కమిషనర్ ఎల్ చంద్రశేఖర రెడ్డి చెప్పారు మార్కాపురం శాసనసభ్యులు కందుల నారాయణరెడ్డి ఆదేశాల మేరకు మండలంలోని నీటి ఎద్దడి ఉన్న గ్రామాల్లో తెలుగుదేశం పార్టీ నాయకులు ఉచిత నీటి ట్యాంకర్లను ఏర్పాటు చేస్తున్నారు అందులో భాగంగా పట్టణ శివారులోని కాటూరి వారి పాలెం గ్రామంలో దేశం పార్టీ నాయకులు ఏర్పాటు చేసిన ఉచిత నీటి ట్యాంకర్ ను సోమవారం నాడు మునిసిపల్ కమిషనర్ చంద్రశేఖర రెడ్డి లాంచనంగా ప్రారంభించారు ఈ సందర్భంగా మునిసిపల్ కమిషనర్ చంద్రశేఖర్ రెడ్డి మాట్లాడుతూ ప్రజలకు నీటి సమస్య లేకుండా చేయాలన్న లక్ష్యంతో పనిచేస్తున్నామని చెప్పారు తెలుగుదేశం పార్టీ నాయకులు నీటి ఎద్దడి గల గ్రామాల్లో ఉచితంగా నీటి ట్యాంకర్లను ఏర్పాటు చేయడం ఎంతో సంతోషకరమైన విషయమని చంద్రశేఖర్ రెడ్డి చెప్పారు ఉచిత నీటి ట్యాంకర్లు ఏర్పాటు చేస్తున్న తెలుగుదేశం పార్టీ నాయకులను ఈ సందర్భంగా ఆయన ప్రత్యేకంగా అభినందించారు ఈ కార్యక్రమంలో మండల తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## మర్రిపూడిలో ఘనంగా దామచర్ల జయంతి వేడుకలు

**పొదిలి, పెన్ పవర్ జూలై 15**

దివంగత మాజీ మంత్రి, తెలుగుదేశం నాయకులు దామచర్ల ఆంజనేయులు జయంతి వేడుకలు సోమవారం నాడు ఘనంగా జరిగాయి మండల కేంద్రమైన మర్రిపూడి గ్రామంలోని దామచర్ల ఆంజనేయులు, మాజీ ముఖ్యమంత్రి, తెలుగుదేశం పార్టీ వ్యవస్థాపకులు ఎన్ టి రామారావు విగ్రహాలకు పూలదండలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు మర్రిపూడి బస్టాండ్ లోని దామచర్ల ఆంజనేయులు, ఎన్టీ రామారావు విగ్రహాలకు పూలదండలు వేసి ఘనంగా నివాళులర్పించిన అనంతరం పలువురు దేశం నాయకులు మాట్లాడుతూ దామచర్ల ఆంజనేయులు, నందమూరి తారక రామారావు లు రాష్ట్ర అభివృద్ధి కోసం చేసిన కృషిని కొనియాడారు ఆయా నాయకుల ఆశయాలను సఫలం చేయడమే తెలుగుదేశం పార్టీ నాయకుల కర్తవ్యమని వారు చెప్పారు ఈ కార్యక్రమంలో రాష్ట్ర తెలుగు రైతు కార్యదర్శి ఎర్రమోతు శ్రీనివాసులు మండల దేశం పార్టీ అధ్యక్షులు సిహెచ్ నర్సారెడ్డి, మాజీ జెడ్పిటిసి సభ్యులు టి నరసింహారావు, టిడిపి సీనియర్ నాయకులు ఆర్



వీరనారాయణ, మండల పరిషత్ మాజీ ఉపాధ్యక్షుడు జి హనుమారెడ్డి, తెలుగుదేశం నాయకులు వై వెంకటరెడ్డి, సిహెచ్ నర్సారెడ్డి బీసీ నాయకులు కే మోహన్ రావు, సిహెచ్ శ్రీను, అంకేపల్లి రమణారెడ్డి, తెలుగుదేశం ఎస్సీ సెల్ నాయకులు గురిజాల పోలయ్య, జి రాజేష్, జి రాజు, జి కోటయ్య రమణయ్య, ఏడుకొండలు తదితరులు పాల్గొన్నారు.

## సిసిఆర్సి కార్డుల మంజూరు పై కౌలు రైతులకు అవగాహన

### కొమరోలు సచివాలయం 1,2పరిధిలో కౌలు రైతులతో సమావేశం నిర్వహణ

### సిసిఆర్సి కార్డు మంజూరు పై విధి విధానాలను వివరించిన వీఆర్వోలు రమణారావు, నాయబ్ రసూల్



**కొమరోలు పెన్ పవర్ జూలై 15**

కౌలు రైతులకు ప్రభుత్వం మంజూరు చేయనున్న సిసిఆర్సి కార్డులపై అవగాహన కల్పించేందుకు సోమవారం కొమరోలు గ్రామ సచివాలయం 1,2 పరిధిలో వీఆర్వోలు వై ఎల్ వి రమణారావు, నాయబ్ రసూల్ ఆధ్వర్యంలో ప్రత్యేక సదస్సు నిర్వహించారు .ఆ సందర్భంగా హాజరైన కౌలు రైతులతో వీఆర్వోలు మాట్లాడుతూ భూమి యజమాని నుంచి భూమిని కౌలుకు తీసుకునే కౌలు రైతు భూమి యజమాని నుంచి పది రూపాయల స్టాంపు పై అగ్రిమెంటు చేసుకోవాలని, దానితోపాటు భూమి యజమాని ఆధార్ కార్డు జిరాక్స్ కాపీ, పట్టాదారు పాస్ పుస్తకం జిరాక్స్ కాపీ ని కూడా పొందాలని వివరించారు. కౌలు చేసుకునే భూమిపై క్రయవిక్రయాలు ,ముటేషన్, భూమి తనఖా పెట్టి బ్యాంకుల ద్వారా రుణాలు పొందటం, తదితర హక్కులు కేవలం భూమి యజమానికి మాత్రమే ఉంటాయని, అయితే భూమి యజమానులకు ప్రభుత్వ పరంగా అందే అన్ని సబ్సిడీ పథకాలు కవులు రైతులకు వర్తిస్తాయని ఆయన వివరించారు. కౌలు రైతులు కేవలం తమ సాగు చేస్తున్న పంటపై మాత్రమే బ్యాంకుల ద్వారా రుణాలు పొందవచ్చని ,పంట సాగు దిగుబడి పై కౌలు రైతులకు హక్కు ఉంటుందని ఆయన తెలిపారు. భూమి యజమాని ద్వారా చేసుకున్న అగ్రిమెంట్ కాల పరిమితి కేవలం 11 మాసాలు మాత్రమే ఉంటుందని వారు చెప్పారు. కావున కౌలు రైతులు భూమి యజమాని నుంచి పొందిన అగ్రిమెంటు ,ఆధార్ కార్డు ,పట్టాదారు పుస్తకం జిరాక్స్ కాపీలతోపాటు కౌలు రైతు యొక్క ఆధార్ కార్డు ,బ్యాంకు పాస్ పుస్తకం జిరాక్స్ కాపీలు ,ఒక పాస్పోర్ట్ సైజ్ ఫోటో తమకు అందజేయాలని ఆ మేరకు వాటిని పరిశీలించి అర్హులైన కౌలు రైతులకు సిసిఆర్సి కార్డులు మంజూరు చేస్తామని వారు తెలిపారు. ఆ కార్యక్రమంలో అగ్రికల్ అసిస్టెంట్ నాన్సీ ఆర్నాల్డ్ ,వీఆర్ఏ రాజేశ్వరి, వీఆర్ఏలు పలువురు కౌలు రైతులు తదితరులు పాల్గొన్నారు.

## పొదిలిలో ఆర్టీసీ కార్మికుల రిలే నిరాహార దీక్షలు

**పొదిలి, పెన్ పవర్ జూలై 15**

ఆర్టీసీ కార్మికుల సమస్యలను వెంటనే పరిష్కరించాలని కోరుతూ సోమవారం నాడు పొదిలి ఆర్టీసీ డిపో ఆవరణలో కార్మికులు రిలే నిరాహార దీక్షలు చేపట్టారు పొదిలి డిపోలోనే కార్మికుల సమస్యలు పరిష్కరించమని ఎన్నిసార్లు తాము కోరినప్పటికీ అధికారులు సక్రమంగా స్పందించకపోవడంతో నిరాహార దీక్షల కార్యక్రమాన్ని చేపట్టడం జరిగిందని ఎంప్లాయిస్ యూనియన్ నాయకులు తెలిపారు పొదిలి డిపో లోని కండక్టర్లు డ్రైవర్లకు డ్యూటీ చార్టు సక్రమంగా వేయకుండా ఇబ్బందులకు గురి చేస్తున్నారని



ఎంప్లాయిస్ యూనియన్ నాయకులు ఎస్.కె ఖాదర్ భాష విమర్శించారు అలాగే కార్మికులకు రావలసిన ఇంక్రిమెంట్ల విషయంలో కూడా సరిగ్గా స్పందించడం లేదని ఆయన ఆక్షేపించారు పొదిలి డిపోలోని ట్రాఫిక్ విభాగపు సూపరింటెండెంట్ కార్మికుల పట్ల కక్ష సాధింపు చర్యలకు పాల్పడుతున్నారని ఆయన ఆరోపించారు వెంటనే పొదిలి డిపోలో నీ కార్మికుల సమస్యల్ని అధికారులు పరిష్కరించాలని ఆయన డిమాండ్ చేశారు లేకుంటే తమ ఆందోళనను ఉధృతం చేస్తామని ఖాదర్ బాషా హెచ్చరించారు సోమవారం నాడు కార్మికులు షేక్ జిలాని, ఎస్ బాబా వలి లు నిరాహార దీక్ష చేపట్టారు ఈ కార్యక్రమంలో ఎంప్లాయిస్ యూనియన్ నాయకులు, కార్మికులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## పొదిలిలో ఘనంగా బెల్లంకొండ సాహితీ పుట్టినరోజు వేడుకలు



**పొదిలి, పెన్ పవర్ జూలై 15**

బెల్లంకొండ విద్యాసంస్థల అధినేత లు బెల్లంకొండ విజయలక్ష్మి, శ్రీనివాసుల ఏకైక కుమార్తె సాహితీ రాయల్ పుట్టినరోజు వేడుకలు సోమవారం నాడు పొదిలిలో ఘనంగా జరిగాయి సాహితి పుట్టినరోజు సందర్భంగా పట్టణంలోని భవిత కేంద్రంలో గల మానసిక వికలాంగుల పాఠశాలలో విద్యార్థినీ విద్యార్థుల మధ్య వేడుకలు నిర్వహించారు ఈ సందర్భంగా అక్కడి విద్యార్థిని విద్యార్థులకు బెల్లంకొండ విజయలక్ష్మి, శ్రీనివాస్ దంపతులు స్వీట్లు పండ్లు పంపిణీ చేశారు ఈ కార్యక్రమంలో మండల విద్యాశాఖ అధికారి శ్రీనివాసరెడ్డి, భవిత పాఠశాల ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

## వైభవంగా మహా పూర్ణాహుతి



**కనిగిరి ఆర్సీఇంచార్జ్, పెన్ పవర్, జూలై 15**

శ్రీలక్ష్మీ నరసింహ స్వామివారి దేవస్థానంలో గత తొమ్మిది రోజులుగా జరుగుతున్న శ్రీవారాహీ అమ్మవారి నవరాత్రులలో భాగంగా సోమవారం జరిగిన మహా పూర్ణాహుతి కార్యక్రమంలో మాజీ మంత్రి ముక్కు కాశిరెడ్డి దంపతులు, దేవాలయ కమిటీ అధ్యక్షులు కుందురు తిరుపతిరెడ్డి దంపతులు, పట్టణ ఆర్యవైశ్య ప్రముఖులు వాగిచెర్ల వెంకటేశ్వర్లు దంపతులు పాల్గొని విశేష పూజలు నిర్వహించారు. గత తొమ్మిది రోజులుగా ఆలయంలో శ్రీవారాహి అమ్మవారికి అభిషేకాలు, ప్రత్యేక పూజలు ఎంతో వైభవంగా నిర్వహించారు. ఆలయంలో కొలువైన శ్రీలక్ష్మీ నరసింహ స్వామికి భక్తులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. పూజలలో పాల్గొన్న భక్తులకు దేవాలయ ఆర్చకులు వంశి శర్మ పూజా ఏర్పాట్లు, శ్రీవారాహి అమ్మవారి మహిమల గురించి భక్తులకు వివరించారు. అనంతరం పూజా కార్యక్రమంలో పాల్గొన్న భక్తులకు తీర్థ ప్రసాదలను అందజేశారు. అలాగే ఆలయంలో భక్తులకు, ప్రజలకు భారీ అన్న ప్రసాద పంపిణీ నిర్వహించారు.

## విద్యార్థులకు దాత సహకారం

**భట్టిప్రోలు పెన్ పవర్ జూలై 15**

మండలంలోని సూరేపల్లి శివారు వేమవరం మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల(ఎల్ ఈ)నందు విద్యార్థులకు అవసరమైన పుస్తకాలు తదిత సామాగ్రితో పాటు,తరగతి గదికి సీలింగ్ ఫ్యాన్ ను గ్రామానికి చెందిన విశ్రాంత ఆర్మీ ఉద్యోగి జంగం పద్మారావు సోమవారం అందించారు.ఈ సందర్భంగా పద్మారావు మాట్లాడుతూ ఇదే పాఠశాలలో తన ముగ్గురు కుమారులు విద్యను అభ్యసించి ఒకరు అమెరికాలో ఉద్యోగం చేస్తున్నారని, మరొకరు ఐఐటీలో ఎంటెక్ విద్యను అభ్యసించారని, మరొకరు ఇడుపులపాయలోని ట్రిబుల్ ఐటీ లో బీటెక్ విద్యనభ్యసిస్తున్నారని పేర్కొన్నారు.ప్రభుత్వ పాఠశాలలో నాణ్యమైన, గుణాత్మకమైన విద్యను ఉపాధ్యాయులు బోధిస్తున్నారనిటంలో సందేహం లేదన్నారు. ఆటపాటల్లో విద్యను అందిస్తారని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు పి కిషోర్,పాస్టర్ జె ప్రసాద్,గ్రామస్తులు తల్లిదండ్రులు విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.



# జన విజ్ఞాన వేదిక జాతీయ కమిటీ ఉపాధ్యక్షుడిగా షేక్ గయాజ్ భాషా ఎన్నిక





**కనిగిరి ఆర్సీఇన్చార్జి, పెన్ పవర్, జూలై 15**

ఈనెల14న బెంగళూరులో జరిగిన జనవిజ్ఞాన వేదిక ఐదవ జాతీయ మహాసభలో జనవిజ్ఞాన వేదిక జాతీయ ఉపాధ్యక్షుడిగా గయాజ్ ఎన్నికయ్యారు. ఈసందర్భంగా గయాజ్ మాట్లాడుతూ అనేక రాష్ట్రాల్లో జనవిజ్ఞాన వేదికను విస్తరింప చేస్తానని, సైన్స్ ప్రచార సంస్థగా జన విజ్ఞాన వేదిక ఇప్పటికే ఎంతో పేరు ప్రఖ్యాతలు కలిగి ఉందని, మూఢనమ్మకాల నిర్మూలన విద్యార్థులకు అవగాహన సదస్సులు, విద్య, ఆరోగ్యం గురించి అనేక కార్యక్రమాలను నిర్వహిస్తూ ఉందని ఈ నేపద్యంలో ఇంకా విస్తృతంగా ఈసంస్థను ముందుకు తీసుకువెళ్తానని అన్నారు. ఈసందర్భంగా జనవిజ్ఞాన వేదిక వ్యవస్థాపకులు డాక్టర్ గన్నపుస బ్రహ్మ రెడ్డి గయాజ్ ను అభినందించారు. గయాజ్ తొలినుంచి జనవిజ్ఞాన వేదికలో ఎంతో విస్తృతంగా పనిచేసిన అనుభవం ఉందని అందువలన రాబోయే రోజుల్లో ఇంకా మంచి కార్యక్రమాలు గయాజ్ చేస్తారని ఆశాభావాన్ని వ్యక్తం చేశారు. జనవిజ్ఞాన వేదిక జాతీయ కమిటీ సభ్యులు అనేక రాష్ట్రాల అధ్యక్ష, కార్యదర్శులు ఈసందర్భంగా గయాజ్ ని అభినందించారు. ప్రముఖ సైకాలజిస్ట్ ప్రత్యూష సుబ్బారావు, ప్రకాశం జిల్లా రచితుల సంఘం అధ్యక్షులు శ్రీనివాసరావు, ఎంతోమంది రచయితలు ఫోన్ చేసి వారి గయాజ్ కు అభినందనలు తెలియజేశారు. రానున్న రోజుల్లో గయాజ్ ఇంకా మంచి ఉన్నతమైనటువంటి స్థాయిలోకి వెళ్లాలని వారు ఆశాభావాన్ని వ్యక్తం చేశారు.

# సెల్ ఫోన్ల దొంగతనాలపై ప్రత్యేక దృష్టి సారించిన ఎస్సై కోటయ్య



**పొదిలి, పెన్ పవర్ జూలై 15**

పొదిలి ప్రాంతంలో సెల్ ఫోన్ లో దొంగతనాలపై మండల పోలీసు సబ్ ఇన్స్పెక్టర్ జి కోటయ్య ప్రత్యేక దృష్టి సారించారు గత వారం రోజుల నుండి ప్రత్యేక బృందాన్ని ఏర్పాటు చేసి సెల్ఫోన్లో దొంగతనాలపై దృష్టి సారించారు దీంతో ఎస్సై ఆధ్వర్యంలోని ప్రత్యేక బృందం దొంగతనాలకు గురైన 15 సెల్ ఫోన్ లను రికవరీ చేసి సోమవారం నాడు బాధితులకు అందజేశారు దీంతో తాము పోగొట్టుకున్న సెల్ ఫోన్లను రికవరీ చేసి అప్పజెప్పినందుకు బాధితులు ఎస్సై కోటయ్యతోపాటు ప్రత్యేక బృందం సిబ్బందిని కృతజ్ఞతలు తెలిపారు.

# కొత్తగా ఆధార్ కార్డు తీసుకునేందుకు స్పెషల్ డ్రైవ్



**కందుకూరు పెన్ పవర్, జూలై 15**

పట్టణంలోని ఒకటవ వార్డు ఏకలవ్య నగర్ ప్రాంతంలో చాలామందికి ఆధార్ కార్డులు లేవని, శాసనసభ్యులు ఇంటూరి నాగేశ్వరరావు దృష్టికి వారు తీసుకొచ్చారు.ఎమ్మెల్యే సూచనతో, ఏకలవ్య నగర్ లో నేడు మంగళవారం (16-07-2024) ఉదయం 10:30 గంటల నుంచి ఆధార్ నమోదు కోసం స్పెషల్ డ్రైవ్ నిర్వహించబడుతుంది. ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వరరావు, సబ్ కలెక్టర్ శ్రీ విద్యాధరి కార్యక్రమాన్ని ప్రారంభిస్తారు. కొత్తగా ఆధార్ కార్డు పొందాలనుకునే వారు ఎవరైనా, ఈ కార్యక్రమంలో పాల్గొనవచ్చు. దయచేసి నియోజవర్గ ప్రజలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

# నెల్లూరు జిల్లా ఎస్పీగా బాధ్యతలు స్వీకరించిన జి. కృష్ణకాంత్



**బ్యూరో పెన్ పవర్, నెల్లూరు జూలై 15**

నెల్లూరు జిల్లా పోలీసు కార్యాలయంలో జిల్లా ఎస్పీ గా జి.కృష్ణకాంత్ భాధ్యతలు స్వీకరించారు. సాదారణ బదిలీలలో భాగంగా కర్నూల్ నుండి నెల్లూరు జిల్లాకు ఎస్పీ గా వచ్చారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన 100 రోజుల గంజాయి నిర్మూలన విధానంలో భాగంగా జిల్లాలో పరిస్థితులకు అనుగుణంగా ప్రత్యేక ప్రణాళికలు రూపకల్పన చేస్తామన్నారు..మహిళలపై జరిగే నేర నిర్మూలన, మహిళా సమస్యల పరిష్కారానికి అధికప్రాధాన్యం ఇస్తామని శాంతి భద్రతల పరిరక్షణ, నేర నియంత్రణ, ట్రాఫిక్ తదితర సమస్యలపై ప్రధానంగా దృష్టి సారించి కార్యాచరణ రూపకల్పన చేస్తామన్నారు..చట్ట వ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడితే కఠిన చర్యలు. సంఘ విద్రోహ శక్తులపై ప్రత్యేక నిఘా పెడుతామన్నారు..ప్రజలకు ఎల్లవేళలా అందుబాటులో ఉంటు ప్రజల సహకారంతో వారి ఆకాంక్షలకు అనుగుణంగా సేవలందించి..ప్రజా సమస్యల పరిష్కారమే ప్రధాన ద్యేయంగా పని చేస్తామన్నారు..పోలీసులు మరియు వారి కుటుంబాల సంక్షేమంపై ప్రత్యేక దృష్టి సారిస్తామన్నారు..ప్రజలు,మీడియా మిత్రుల స్నేహపూర్వక సహకారం ఎంతో అవసరం. సమన్వయంతో ముందుకెల్దామన్నారు..అనంతరం సబ్ డివిజన్, సర్కిల్ పోలీసు అధికారులు, యస్.బి., డీసీఆర్ బీ, పోలీసు కార్యాలయ సిబ్బంది, అన్ని విభాగాల అధికారులు, సిబ్బంది, తదితరులు కలిసి శుభాకాంక్షలు తెలిపారు.

# ఈనెల 17న ఒంగోలులో జరగనున్న రేషన్ డీలర్ల సమావేశాన్ని జయప్రదం చేయాలి



**పొదిలి, పెన్ పవర్ జూలై 15**

ఈనెల 17వ తేదీన బుధవారం నాడు జిల్లా కేంద్రమైన ఒంగోలు నగరంలో జరుగునున్న రేషన్ డీలర్ల సర్వసభ్య సమావేశాన్ని పూర్తిస్థాయిలో జయప్రదం చేయాలని మండల డీలర్ల సంఘం తీర్మానించింది సోమవారం నాడు మండల డీలర్ల సంఘం అధ్యక్షులు షేక్ గౌస్ బాషా విలేకరులతో మాట్లాడుతూ ఈ విషయాన్ని చెప్పారు రాష్ట్ర డీలర్ల సంఘం అధ్యక్షులు మాధవరావు ఆదేశాల మేరకు ఒంగోలు నగరంలో డీలర్ల సంఘం సర్వసభ్య సమావేశం జరుగునుందన్నారు. ఆ సమావేశాన్ని పూర్తిస్థాయిలో జయప్రదం చేసే విధంగా జిల్లాలోని డీలర్లు కృషి చేయాలని గౌస్ భాషా కోరారు జిల్లాలోని అన్ని మండలాలకు చెందిన రేషన్ డీలర్లు విధిగా ఒంగోలులో జరిగే సర్వసభ్య సమావేశానికి హాజరుకావాలని గౌస్ బాషా కోరారు ఈ సమావేశంలో మండల డీలర్ల సంఘం నాయకులు కూడా పాల్గొన్నారు.

## ప్రతిష్టాత్మక ఎ.ఐ.సి.టి.ఇ.వారి ప్రగతి స్కాలర్షిప్ లను సాధించి న

# 32 మంది సెయింట్ ఆన్స్ కాలేజ్ విద్యార్థినులు



**చీరాల, జూలై 15,పెన్ పవర్**

చీరాల సెయింట్ ఆన్స్ కాలేజ్ ఆఫ్ ఇంజనీరింగ్ అండ్ టెక్నా లజి, బి.టెక్ మొదటి సంవత్స రం చదువుతున్న 30 మంది వి ద్యార్థినులు, డిప్లొమా ఫస్టియర్ చదువుతున్న ఇద్దరు విద్యార్థి నులు,మొత్తం 32 మంది విద్యా ర్థినులు, జాతీయ స్థాయిలో ఎ. ఐ.సి.టి.ఇ. వారి, ప్రగతి స్కాల ర్ షిప్ లను సాధించారని, కళా శాల సెక్రటరి వనమా రామ కృష్ణా రావు, కరస్పాండెంట్ య స్. లక్ష్మణ రావు లు సంయుక్తం గా తెలిపారు. ఇటీవల ఆల్ ఇం డియా కౌన్సిల్ ఆఫ్ టెక్నికల్ ఎ డ్యుకేషన్ వారు ప్రకటించిన, జాతీయస్థాయి ప్రగతి స్కాలర్షి ప్ లను, కళాశాల విద్యార్థులు 32మంది కైవసం చేసుకున్నట్లు కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్. కె. జగదీష్ బాబు తెలిపారు. కళా శాలలో బి.టెక్ ఫస్టియర్ చదు వుతున్న 30 మంది, డిప్లొమా మొదటి సంవత్సరం చదువు తున్న ఇద్దరు విద్యార్థినులు, ప్రగతిస్కాలర్ షిప్ లను కైవసం చేసుకున్నట్లు తెలిపారు. ప్రగతి స్కాలర్షిప్ లు పొందిన కళాశా లల్లో, చీరాల సెయింట్ ఆన్స్ కళాశాల బాపట్ల, ప్రకాశం జిల్లా ల్లో మొదటి స్థానంలో, ఆంధ్ర ప్రదేశ్లో 5వ స్థానంలో నిలచిన ట్లు తెలిపారు. ఈ స్కాలర్షిప్ క్రింద బి.టెక్ విద్యార్థులకు, సం వత్సరానికి రు. 50 వేల చొప్పు న 4సంవత్సరాలు (మొత్తం రు.2.00లక్షలు), డిప్లొమా విద్యా ర్థులకు సంవత్సరానికి రు. 50 వేల చొప్పున, 3సంవత్సరాల కు(మొత్తం రు.1.50లక్షలు), ఆ ల్ ఇండియా కౌన్సిల్ ఆఫ్ టెక్ని కల్ ఎడ్యుకేషన్ వారు అందజే స్తారని తెలిపారు. ఈ సందర్భం గా కళాశాలలో జరిగిన అభినం దన సభలో, కళాశాల ప్రిన్సిపా ల్ డాక్టర్ కె. జగదీష్ బాబు మా ట్లాడుతూ,స్కాలర్షిప్ లు పొంది న విద్యార్థులు, చదువులో మం చి శ్రద్ధ కనపరచి, ఉన్నత ఉద్యో గ అవకాశాలు పొందాలని ఆ కాంక్షించారు.అక్రిడిషన్స్ డైరెక్టర్ డాక్టర్ సి. సుబ్బారావు మాట్లా డుతూ, ప్రగతి స్కాలర్షిప్ లను పొందిన విద్యార్థినులు, విజ్ఞానా న్నిసముపార్జించి,ఉన్నత ఉద్యో గ అవకాశాలను కైవసం చేసుకో వాలని ఆకాంక్షించారు. సమగ్ర విజ్ఞాన నాయకత్వ లక్షణాలను పెంపొందించుకోవాలనికోరారు. ఫస్ట్ఇయర్ ఇన్చార్జ్ యస్.అమ రనాథ్ బాబు కో- ఆర్డినేటర్ గా వ్యవహరించిన ఈ కార్యక్రమం లో, వివిధ విభాగాధిపతులు, అధ్యాపకులు, విద్యార్థినుల త ల్లి తండ్రులు, విద్యార్థినీ, విద్యా ర్థులు పాల్గొన్నారు.

# అవోపా సేవలు ప్రశంసనీయం

**ఆర్యవైశ్య ప్రముఖులు తాతా కుమారస్వామి, లక్ష్మీలు**

**చీరాల, జూలై 15,పెన్ పవర్**






అవోపా సేవా కార్యక్రమాలు, అందిస్తున్న సేవలు స్ఫూర్తి దా యకం, ప్రశంసనీయమని,ఆర్య వైశ్య ప్రముఖులు తాతా కుమా రస్వామి, లక్ష్మీ లు అన్నారు. అవోపా, చీరాల కార్యాలయ ఆ వరణలో, వికలాంగులు, వృద్ధు లకు పెన్షన్, బియ్యం, భోజనం పంపిణీ కార్యక్రమాన్ని నిర్వహిం చారు. 180 మందికి అవోపా ప్ర తినిధులతో కలిసి, ముఖ్య అతి ధులుగా హాజరైన తాతా కుమా రస్వామి, లక్ష్మీ లు పంపిణీ చే శారు.ఈ సందర్భంగా ముఖ్య అతిధులుగా హాజరైన తాతా కుమారస్వామి, లక్ష్మీ లు మా ట్లాడుతూ, దాతల సహాయ, సహకారాలతో, ఎన్నో సేవా కార్యక్రమాలను నిర్వహిస్తున్న అవోపా, చీరాల సేవలను కొని యాడుతూ, అవోపా ప్రతినిధు లను అభినందించారు. కార్యక్ర మంలో ప్రాజెక్ట్ చైర్మన్ మారు టూరి రాఘవేంద్రరావు, అధ్యక్షు లు వలివేటి మురళీకృష్ణ, కోశా ధికారి పేర్ల వెంకట రామయ్య, రమేష్, నాగేశ్వర రావు, సత్య నారాయణ, మస్తాన్ రావు, భాగ్యలక్ష్మి, సుకన్య, తదితరు లు పాల్గొన్నారు.

# ఎమ్మెల్యే ఇంటూరికి పాస్టర్ల ఆశీర్వచనం







**కందుకూరు పెన్ పవర్, జూలై 15**

కందుకూరు నియోజకవర్గంలోని ఐదు మండలాల పాస్టర్లు, గోనుగుంట వెంకటేశ్వర్లు (తిమోతి) ఆధ్వర్యంలో కందుకూరు శాసనసభ్యులు ఇంటూరి నాగేశ్వరరావు ని సోమవారం మర్యాదపూర్వకంగా కలిశారు. ఎమ్మెల్యేగా విజయం సాధించటం పట్ల సంతోషం వ్యక్తం చేస్తూ నాగేశ్వరరావు ని ఘనంగా సత్కరించి, ఆశీర్వదించారు. పాస్టర్లకు ఎప్పుడు ఏ సమస్య వచ్చినా తనను నేరుగా సంప్రదించవచ్చని ఎమ్మెల్యే వారికి భరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో జడ ఆంతోనిబాబు, శ్యామ్, జోసఫ్ కుమార్, కాలేబు, యాకోబు, దేవకుమార్, లాబాను, యేసుదాసు, సామ్యేలు, నాగేశ్వరరావు, పలువురు పాస్టర్లు ఎమ్మెల్యే ని కలిశారు.

# మాజీ ఎమ్మెల్యే డాక్టర్ సజ్జా చంద్రమౌళి సేవలు స్ఫూర్తి దాయకం

## చీరాల ఎమ్మెల్యే మద్దులూరి మాలకొండయ్య

### అత్యంత ఘనంగా స్వర్గీయ మాజీ ఎమ్మెల్యే డాక్టర్ సజ్జా చంద్రమౌళి జయంతి వేడుకలు







**చీరాల, జూలై 15,పెన్ పవర్**

మాజీ ఎమ్మెల్యే డాక్టర్ సజ్జా చంద్రమౌళి సేవలు స్ఫూర్తి దా యకమని, ఆయన ఆశయాల సాధన కు, అంకిత భావంతో కృషి చేస్తానని, చీరాలఎమ్మెల్యే మద్దులూరి మాలకొండయ్య అన్నారు. ప్రఖ్యాత వైద్య నిపు ణులు, ప్రఖ్యాత రాజకీయవేత్త, చేనేత ముద్దుబిడ్డ, మాజీ ఎమ్మె ల్సీ, మాజీ ఎమ్మెల్యే స్వర్గీయ డాక్టర్.సజ్జా చంద్రమౌళి 97వ జయంతి వేడుకలను, అత్యం త ఘనంగా నిర్వహించారు. చీరాల గడియార స్తంభం సెం టర్ లోని, చంద్రమౌళి విగ్రహా నికి, చీరాల శాసనసభ్యులు మద్దులూరి మాల కొండయ్య పూలమాల వేసి, ఘనంగా ని వాళులు అర్పించారు. ఈ సం దర్భంగా ఎమ్మెల్యే కొండయ్య మాట్లాడుతూ, స్వర్గీయ మాజీ ఎమ్మెల్యే డాక్టర్ సజ్జా చంద్రమౌ ళి నిష్కల్మష హృదయుడు, ని గర్వి, నిరాడంబరుడని, ఎమ్మె ల్యే గా చీరాల నియోజకవర్గ అభివృద్ధికి, చేనేతల అభ్యున్న తికి, ఆయన చేసిన సేవలు చిర స్మరణీయమన్నారు. స్వర్గీయ చంద్రమౌళి కుమారుడు, ప్రము ఖవైద్యులు డాక్టర్ సజ్జా రవీంద్ర బాబు తో కలిసి, కేక్ కట్ చేసి అందరికీ పంచి పెట్టారు. పలు వురు వక్తలు చంద్రమౌళి చేసిన సేవలను గుర్తు చేశారు. కార్యక్ర మంలో తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకురాలు డాక్టర్ సజ్జా హేమలత, గుద్దంటి చంద్రమౌళి, కౌతరపు జనార్ధన్, గజవల్లి శ్రీనివాసరా వు, గంజి పురుషోత్తం, కొమ్మ నబోయిన రజిని, మంచాల రామిరెడ్డి, యర్రా శివ నాగమ ల్లేశ్వరి, ఉప్పు శాంతమ్మ, కారం పూడి పద్మిని, ఎంఆర్ఎఫ్ రమే ష్, నారా తిరుపతయ్య, తేజ, రత్నబాబు, సయ్యద్ బాబు, చంద్ర, రాజా, తెలుగుదేశం, జనసేన, బిజెపి నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పెద్దసంఖ్యలో పాల్గొన్నారు.

# గురుపౌర్ణమి కి ఆరాధ్యుడు శ్రీ కృష్ణ భగవానుడే




**కొనకనమిట్ల పెన్ పవర్ జులై 15**

కొనకనమిట్ల మండలంలోని తువ్వపాడు, తన్నీరువారిపల్లే, కాట్రగుంట గ్రామాల్లో త్రైత సిద్ధాంతం-ప్రబోధ సేవాసమితి ఇందూ జ్ఞాన వేదిక దొనకొండ కమిటీ సభ్యుల ఆధ్వర్యంలో సోమవారం త్రైత సిద్ధాంత భగవద్గీత ప్రచారం నిర్వహించారు.అనంతరం వారు మాట్లాడుతూ...ఆది మద్యాంత రహితుడైన పరమాత్మ భూమి పై భగవంతుడు శ్రీకృష్ణుడు గా జన్మిస్తే ఆయనను గురువు అని అంటాము... పూర్వము గురువు గుండ్రాయి లాంటి వాడు సామెత గా అనె వారని ఆది అంతము లేని గుండ్రాయి కూడా మొదలు చివర అనేవి ఉండవు కాబట్టి అలా పోల్చారు... దేవుడే మనిషి జన్మిస్తే ఆయనను మాత్రమే గురువు అని అనాలనీ ఆషాడ మాసంలో చంద్రుడు గుండ్రం గా పెద్ద గా ఉండుట వలన గురు పౌర్ణమి గా నిర్ణయించి సాక్షాత్తు శ్రీ కృష్ణుడు ని మాత్రమే జగద్గురువు గా భావించి గురు పూజ చెయ్యాలి అని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో త్రైతసిద్ధాంతం-ప్రబోధ సేవాసమితి ఇందూ జ్ఞాన వేదిక- దొనకొండ కమిటీ అద్యక్షులు టి.ఏడుకొండలు,సభ్యులు ఏ.చెన్నకేశవులు,టి.నవీన్,టి.ఆదిలక్ష్మి,ఏ.కాశీ లక్ష్మి,ఏ.వైష్ణవి,ఏ.సుబ్బులు,బీ.సీతమ్మ, జీ.సరస్వతి, జి.సుబ్బమ్మ తదితరులు పాల్గొన్నారు.

# మోడీ పాలనలో ప్రతి దినం రాజ్యాంగ హత్యా దినమే...

రాష్ట్ర కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి ఎం రాధాకృష్ణ....!!



చిలకలూరిపేట పెన్ పవర్ ప్రతినిధి జూలై 15

దేశంలో అత్యవసర పరిస్థితి ప్రకటించి 50 సంవత్సరాలు పూర్తవుతున్న సందర్భంగా జూన్ 25వ తేదీని రాజ్యాంగ హత్యా దినంగా భారతీయ జనతా పార్టీ ప్రభుత్వం ప్రకటించడం దయ్యాలు వేదాలు వల్లించినట్లు ఉంది అని రాష్ట్ర కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి ఎం రాధాకృష్ణ తీవ్రంగా విమర్శించారు. మోడీ 10 సంవత్సరాల పాలనా కాలంలో ప్రతి దినం రాజ్యాంగ హత్యా దినమే అయినప్పుడు జూన్ 25వ తేదీని రాజ్యాంగ హత్యాదినంగా ప్రత్యేకంగా ప్రకటించడం హాస్యాస్పదంగా ఉందని అన్నారు. ఈ పది సంవత్సరాల పాలనా కాలంలో రాజ్యాంగ వ్యవస్థలన్నిటిని పూర్తిగా నిర్వీర్యం చేసి పత్రికా రంగాన్ని కూడా తమ గుప్పెట్లో పెట్టుకుని తమకు వ్యతిరేకంగా మాట్లాడే ఏ పార్టీ నాయకుడిని అయినా, ఉద్యమ కారులను అక్రమ కేసులలో ఇరికించి దేశంలో ప్రతి రోజూ భయోత్పాతాన్ని సృష్టిస్తున్న భారతీయ జనతా పార్టీ పాలకులకు ఇందిరాగాంధీ నివిమర్శించే అరత లేదని అన్నారు. ఆనాటి ప్రత్యేక పరిస్థితుల్లో దేశంలో అత్యవసర పరిస్థితి ప్రకటించగా భారతీయ జనతా పార్టీ నాయకులైన అటల్ బిహారీ వాజ్పేయి, ఆర్ఎస్ఎస్ మరియు శివసేన అధినేత బాల్ థాకరేలు సైతం మద్దతు పలికిన విషయం మోడీ అమిత్ షా లకు తెలియకపోవడం ఆశ్చర్యకరంగా ఉందని అన్నారు. ప్రతిపక్ష నాయకుడు రాహుల్ గాంధీ రాజ్యాంగం యొక్క విశిష్టతను చాటి చెప్పడం, రాజ్యాంగం యొక్క ప్రాధాన్యతను పెంపొందించడం కోసం ప్రయత్నిస్తుంటే తట్టుకోలేక భారతీయ జనతా పార్టీ నాయకులు ఈ విధమైన కుట్ర పన్నారని ఆరోపించారు. దేశ ప్రజలు 10 సంవత్సరాల మోడీ పాలనా కాలంలో ప్రతిరోజు చేస్తున్న రాజ్యాంగ విరుద్ధమైన పనులను గమనిస్తూనే ఉన్నారని అన్నారు. ఎన్డీఏ పాలన మీద ప్రజలకు విరక్తి కలిగింది అనడానికి ప్రత్యక్ష ఉదాహరణ ఈనెల లో ప్రకటించిన ఏడు రాష్ట్రాల్లో జరిగిన ఉప ఎన్నికల్లో ఎన్డీఏ కూటమి అభ్యర్థులను ఘోరంగా ఓడించి ప్రజలు చావు దెబ్బ కొట్టారని రాధాకృష్ణ అన్నారు. ఇప్పటికైనా భారతీయ జనతా పార్టీ నాయకులు, పాలకులు దురాలోచనలు మానుకొని జూన్ 25 ప్రకటించిన కార్యక్రమాన్ని రద్దు చేసుకొని, పొరబాటు సరిదిద్దుకోవాలి అని రాధాకృష్ణ డిమాండ్ చేశారు.

# ఓనిల ఫంక్షన్ లో పాల్గొన్న యారవ శ్రీనివాసులు



పెన్ పవర్ పామూరు జూలై 15

మండలంలోని పడమర కట్టకిందపల్లి గ్రామ నివాసి షేక్ బికారి కుమార్తె ఓనిల ఫంక్షన్ వేడుక సోమవారం జరిగినది. ఈ వేడుక కార్యక్రమంలో మండల తెలుగుదేశం పార్టీ నాయకులు యారవ శ్రీనివాసులు పాల్గొని.చిన్నారిని ఆశీర్వదించారు. వారితో పాటు మహబూబ్ బాషా, ఖాజావలి, ఖాజా రసూల్ కుటుంబ సభ్యులు , గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

# ఎన్టీఆర్ గృహాలకు బిల్లులు మంజూరు అయ్యేనా...!

**వైసీపీ ప్రభుత్వంలో ఎన్టీఆర్ గృహాలకు బిల్లులు నిలిపివేత**

**ప్రభుత్వం మారటంతో ఆశగా చూస్తున్న ఎన్టీఆర్ గృహ లబ్ధిదారులు**

పాడేరు/గూడెం కొత్తవీధి/పెన్ పవర్,జూలై 15

ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో 2019 క్రితం అప్పటి తెలుగుదేశం ప్రభుత్వం పేదలకు సొంతింటి కల నెరవేర్చటం కొరకు ఎన్టీఆర్ గృహాలను అర్హులైన లబ్ధిదారులకు మంజూరు చేసింది.సుమారు లక్ష 50 వేల రూపాయలు తెలుగుదేశం ప్రభుత్వం ఇస్తుండటంతో సొంతింటి కలలు నెరవేర్చుకోవటానికి లబ్ధిదారులు ఎంతో ఉత్సాహంగా ముందుకు వచ్చారు.రేకుల షెడ్లను, పూరిళ్లను కూలదోసి పక్కా గృహ నిర్మాణాన్ని ప్రారంభించారు. పునాది దశ నుండి స్లాబ్ వరకు నిర్మాణాలు చేపట్టారు.అనంతరం ఎన్నికలు రావడంతో రాష్ట్రంలో ప్రభుత్వం మారింది. జగన్మోహన్ రెడ్డి ముఖ్యమంత్రిగా వైసిపి ప్రభుత్వం రావడంతో ఎన్టీఆర్ గృహాలకు బిల్లులు మంజూరు చేయకపోవడంతో అసంపూర్తిగా ఆగిపోయాయి. అప్పటి నాయకులు బిల్లులు చేయిస్తామని చెప్పటమే కానీ వైసిపి ప్రభుత్వం ఐదు సంవత్సరాలు అయిపోయిన ఎన్టీఆర్ గృహాలకు బిల్లులు చేయకుండా మొండి వైఖరి చూపించింది. తెలుగుదేశం ప్రభుత్వ హయాంలో ఇళ్ళ నిర్మాణం ప్రారంభించిన లబ్ధిదారులు బిల్లుల కోసం వెయ్యి కళ్ళతో ఎదురు చూసి చివరకు ఆశ వదులుకున్నారు. అనంతరం 2024 సార్వత్రిక ఎన్నికల్లో ఎన్డీఏ కూటమి భారీ మెజార్టీతో ప్రభుత్వం ఏర్పాటు చేయటంతో ఎన్టీఆర్ గృహ నిర్మాణ లబ్ధిదారులలో ఆశలు చిగురుస్తున్నాయి.

# ఎర్రగుంట్ల గ్రామంలో ఇరువర్గాల మధ్య ఘర్షణ

*ఒకరికి గాయాలు -క్షతగాత్రుడు లక్కమనేని తిరుమలయ్యను 108 వాహనంలో గిద్దలూరు ఆసుపత్రికి తరలింపు.*

*చికిత్స పొందుతూ గిద్దలూరు పోలీసులకు స్టేట్మెంట్ ఇచ్చిన తిరుమలయ్య.*

*వైసీపీ కార్యకర్త తిరుమలయ్యను పరామర్శించిన జడ్పిటిసి వెంకట నాయుడు వైసీపీ సీనియర్ నేత నాదెళ్ల వెంగయ్య చౌదరి తదితరులు.*

కొమరోలు పెన్ పవర్ జూలై 15

కొమరోలు మండలం అల్లినగరం పంచాయతీలోని ఎర్రగుంట్ల గ్రామంలో సోమవారం ఉదయం ఇరువర్గాల మధ్య ఘర్షణ జరిగింది. ఆ ఘర్షణలో ఆ గ్రామానికి చెందిన వైసీపీ కార్యకర్త లక్కమనేని తిరుమలయ్యకు కంటిపై గాయాలయ్యాయి. లక్కమనేని తిరుమలయ్య పాత్రికేయులకు తెలిపిన వివరాల మేరకు సోమవారం ఉదయం ఆ గ్రామంలోని దేవాలయంలో మేకలు ఉండటాన్ని గమనించిన లక్కమనేని తిరుమలయ్య వాటిని బయటకు తరలించాడు .అయితే మేకల యజమాని పిల్లి పల్లె తిరుమలయ్య మరో ముగ్గురు మేకలను బయట తరలించడానికి వ్యతిరేకించారు. దేవుని ఆలయంలో మేకలు తోలటం ఎంతవరకు సమంజసమని, అవి మలమూత్రాలతో ఆలయంలోని గర్భగుడిని కూడా అపవిత్రం చేశాయి కదా అంటూ లక్కమనేని తిరుమలయ్య వారిని ప్రశ్నించాడు. ఆ సందర్భంగా లక్కమనేని తిరుమలయ్య, పిల్లి పల్లె తిరుమలయ్య మధ్య వాగ్వివాదం జరిగింది .దీనితో పిల్లిపల్లి తిరుమలయ్య లక్కమనేని తిరుమలయ్య పై దాడి చేశారు. ఆ దాడిలో తిరుమలయ్య కంటికి రక్త గాయం అయింది .సమాచారాన్ని 108 వాహన సిబ్బందికి అందించగా వారు వచ్చి గాయపడిన తనకు ప్రథమ చికిత్స చేసి108 వాహనంలో గిద్దలూరు ఆసుపత్రికి తరలించారని లక్కమనేని తిరుమలయ్య తెలిపారు. ప్రభుత్వ వైద్యాధికారుల ద్వారా సమాచారం అందుకున్న గిద్దలూరు పోలీసులు సోమవారం ఉదయం 10 గంటల సమయంలో ప్రభుత్వ ఆసుపత్రికి వెళ్లి లక్కమనేని తిరుమలయ్యతో స్టేట్మెంట్ రికార్డ్ చేశారు. సదరు స్టేట్మెంట్ ను కొమరోలు పోలీస్ స్టేషన్ కు పంపించనున్నట్లుగా



గిద్దలూరు పోలీసులు తనకు చెప్పారని తిరుమలయ్య తెలిపారు. వైసీపీ కార్యకర్త లక్కమనేని తిరుమలయ్య గాయపడినట్టుగా సమాచారం అందుకున్న కొమరోలు జడ్పిటిసి సభ్యులు సారే వెంకట నాయుడు,



మండల వైసీపీ సీనియర్ నేత నాదెండ్ల వెంగయ్య చౌదరి ,అల్లినగరం వైసీపీ నేతలు బంగారు విశ్వరూపం, గోల్కొండ అబ్దుల్ సుభాన్ తదితర వైసిపి నేతలు, కార్యకర్తలు గిద్దలూరు వెళ్లి ప్రభుత్వ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న లక్కమనేని తిరుమలయ్యను పరామర్శించారు. ఇది ఇలా ఉండగా సోమవారం సాయంత్రం ఐదు గంటల వరకు కూడా ఎర్రగుంట్లలో జరిగిన సంఘటనపై తమకు ఎలాంటి ఫిర్యాదులు అందలేదని కొమరోలు పోలీసులు తెలిపారు. సార్వత్రిక ఎన్నికలు ముగిసినప్పటి నుంచి తమ గ్రామంలో తరచుగా వాగ్వాదాలు ,చిన్నచిన్న ఘర్షణలు జరుగుతున్నాయని ఎర్రగుంట్ల గ్రామస్తులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.

# అవధాన ప్రక్రియ తెలుగు భాషకు గర్వకారణం

*సహజసాహితీ సంస్థ వ్యవస్థాపకులు, ప్రముఖ కవి వడలి రాధాకృష్ణ*



చీరాల, జూలై 15,పెన్ పవర్

తెలుగుభాషలో ఉన్న అవధాన ప్రక్రియ, ప్రపంచంలో ఎక్కడా లేదని,ఇది అద్భుతమైన విజ్ఞానం తో కూడిన ఆంధ్రుల ఆస్తి అని, సహజ సాహితీ సంస్థ వ్యవస్థా పకులు, ప్రముఖ కవి వడలి రాధాకృష్ణ అన్నారు.అవధాని మానేపల్లి నాగ కుమార శర్మ చేత అష్టావధానం, విద్యా కా లేజీ లో జరిగింది.సభాధ్యక్షులు కోడూరి ఏకాంబరేశ్వర బాబు మాట్లాడుతూ, అవధానము అనే సాహిత్య ప్రక్రియ,తెలుగు వారి సొత్తు అని ప్రపంచంలో ఏ భాషలోనూ లేని ఈ అవధానం లో, ముఖ్యమైన వ్యక్తి అవధాని అంటే, ఎంతో ఏకాగ్రత వున్న పండితుడని అన్నారు. విశేష మైన భాషా పాండిత్యం, సమ యస్ఫూర్తి, కల్పనా చాతుర్యం, చమత్కారం సమపాళ్ళలో ఉం డాలని అన్నారు. కలం,కాగితం పట్టకుండా, కేవలం తన ధారణ లతో, మధ్య మధ్య ఏకాగ్రతను భంగపరుస్తూ, అప్రస్తుత ప్రసంగి వేసే వింత ప్రశ్నలకు, సముచితంగా సమాధానం చెబుతూ, కవితా వ్యాసంగం కావించడం అద్భుతం అని అన్నారు. నారి పెళ్ళ ప్రకాశరావు జ్యోతి ప్రజ్వ లన చేయగా, సభా సంచాలకు లుగా పర్చూరి కృష్ణమాచార్యు లు వ్యవహరించారు. పృచ్ఛకు లుగా గుత్తి విశ్వేశ్వరరావు (ని షిద్ధాక్షరి), వంగర శ్రీధర్ (సమ స్య), చిలకపాటి శ్రీనివాసాచా ర్యులు(దత్తపది), కోట నాగేశ్వ రరావు(వర్ణన), వలివేటి ముర శీకృష్ణ(ఆశువు), పవని భాను చంద్రమూర్తి (యాంత్రికగణన), కొసనంనాగమాంబ(వ్యస్తాక్షరి), వడలి రాధాకృష్ణ (అప్రస్తుత ప్రసంగం)లు వ్యవహరించారు. అనంతరం అవధాని మానేపల్లి నాగకుమారశర్మ కి, చిలకపాటి కృష్ణమాచార్యులు, రంగనాయ కమ్మ సాహితీ పురస్కారం -20 24 'ధారణా ధురీణ ' బిరుదు ప్రదానం చేయగా, రావులకొల్లు వెంకట రంగాచార్యులు వేదాశీస్సులు అందజేశారు. బందా శక్తి ధర్, ధర్మవరపు వెంకటరమణ, బాలాజీ తదితరులు పర్యవేక్షించారు.

# మొహారం వేడుకల్లో వైభవంగా పగలు సరిగేసు



గిద్దలూరు పెన్ పవర్ జులై 15

మొహారం వేడుకల్లో భాగంగా సోమవారం నాడు గిద్దలూరు లోని రెండు పీర్ల చావిళ్ల లో పగలు సరిగేసును నిర్వాహకులు వైభవంగా నిర్వహించారు ఖాదర్ వలి స్వామి 'మహబూబ్ సుభాని స్వామి వార్ల పేర్ల తో పాటు ఇతర స్వాముల పీర్లను సర్వాంగసుందరంగా అలంకరించి గ్రామోత్సవం నిర్వహించారు భక్తులు కొబ్బరి కాయలు చక్కెర ను చదివింపులు చేసి మొక్కులు చెల్లించుకున్నారు ఈసందర్భంగా ఉత్సవంలో తప్పెట్ల మోతలు మోగాయి.

# వైకాపా అయిదేళ్ల పాపాలే నీటి సరఫరాలో శాపాలయ్యాయి

***15 రోజుల్లో చిలకలూరిపేట ప్రజలకు ఎన్టీఆర్ సుజల పథకం ద్వారా తాగునీరు***

***ఎన్టీఆర్ సుజల పథకం, పాతచెరువు, కొత్తచెరువు పరిశీలించిన ప్రత్తిపాటి***







చిలకలూరిపేట పెన్ పవర్ ప్రతినిధి జూలై 15

రాష్ట్రంలో గడిచిన అయిదేళ్లలో వైకాపా ప్రభుత్వం చేసిన పాపాలే తాగునీటి సరఫరా విషయంలో శాపాలై ప్రజల్ని ఇబ్బంది పెడుతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు మాజీమంత్రి, తెలుగుదేశం పార్టీ సీనియర్ ఎమ్మెల్యే ప్రత్తిపాటి పుల్లారావు. కీలకమైన తాగునీటి ప్రాజెక్టులను పడకేయించడం, కనీసం నీటి నాణ్యత పరీక్షల్ని పట్టించుకోక పోవడం వల్లనే ఇప్పుడు సమస్యలు ఒక్కొక్కటే వెలుగులోకి వస్తున్నాయన్నారు. చిలకలూరిపేట పట్టణం ఎన్టీఆర్ సుజల పథకం, పట్టణానికి తాగునీరు అందించే పాత చెరువు, కొత్త చెరువును సోమవారం ఆయన పరిశీలించారు. చెరువుల్లో జలాలు రోజురోజుకు తగ్గుముఖం పడుతుండడం, ఉన్న అరా కొరా నీరు కాస్త రంగుమారి కలుషితంగా ఉండడంతో తీసుకోవాల్సిన చర్యలపై అధికారులకు దిశానిర్దేశం చేశారు. ప్రస్తుతం చెరువుల్లో ఉన్న నీరు 23 రోజుల లోపు అవసరాలకే సరిపోతాయని, అంతలోపు ప్రత్యామ్నాయాలు కూడా అన్వేషించాలన్నారు. తెలుగుదేశం గత ప్రభుత్వ హయాంలో సుమారు రూ.6 కోట్లతో నిర్మించిన ఎన్టీఆర్ సుజల పథకాన్ని వైసీపీ నిర్వీర్యం చేయడం వల్లనే ఇలాంటి దుస్థితి దాపురించిందని ఈ సందర్భంగా ఆవేదన వ్యక్తం చేశారు ప్రత్తిపాటి. చిలకలూరిపేటలో 25 అవుట్లెట్ పాయింట్లు పెట్టి పట్టణంలో పేదలకు రూ.2కే 20 లీటర్ల సురక్షిత నీటిని సరఫరా చేసే ప్లాంట్ను ఐదేళ్లుగా పాడుబెట్టారని మండిపడ్డారు. తెలుగుదేశం గత ప్రభుత్వంలోనే పనిచేయడం కూడా మొదలు పెట్టిన ప్లాంట్ను మూలన పడేయడం దారుణం కాదా అని ప్రశ్నించారు. ఆ ప్లాం ట్ దుస్థితి చూడలేక మధ్యలో రూ.20 లక్షలు పెట్టి మరమ్మతులు చేయించి వాడుకలోకి తెస్తామ న్నాఅడ్డుకున్నారని మండిపడ్డారు. అడ్డుకోవడమే కాక పోలీసుల దౌర్జన్యంతో పాటు తమ పార్టీ నాయకులపై ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ కేసు పెట్టారని, ఆ కేసు ఇప్పటికీ ఉందన్నారు. నరసరావుపేట వెళ్లి బెయిల్ తెచ్చుకోవాల్సిన దుస్థితి ఆనాడు



సృష్టించారన్నారు. అన్ని దుర్మార్గాలకు అవినీతి మంత్రి ఒడిగట్టారని అన్నారు. వైసీపీ ప్రభుత్వ తప్పిదాలు, వైఫల్యం కారణంగా చిలకలూరిపేట ప్రజలకు మరో 45 రోజులు నీటి కష్టాలు తప్పవని.. ఉన్నంతలో మెరుగైన నీటిని సరఫరా చేసేందుకు ప్రయత్నిస్తున్నామని చెప్పారు.ఎన్టీఆర్ సుజల స్రవంతి పథకం ప్లాంట్కు రూ.15 లక్షలతో మరమ్మతులు చేయించి 15 రోజుల్లో అందుబాటులోకి తెస్తామని రూ.2కే 20 లీటర్ల సురక్షితమైన మంచినీటిని అందిస్తామన్నారు ప్రత్తి పాటి. చెరువు నీటి విషయమై జలవనరుల శాఖ మంత్రి నిమ్మల రామానాయుడు, కార్యదర్శి సాయిప్రసాద్తో మాట్లాడామన్నారు. సాగర్ కుడికాల్వ ద్వారా 5 టీఎంసీలు విడుదల చేసి ముందు తాగునీటికి ఇవ్వాలని కోరినట్లు తెలిపారు. చిలకలూరిపేట, వినుకొండతోపాటు నీటి కొరత ఉన్న ప్రాంతాలకు సరఫరా చేయాలని కోరామన్నారు. చంద్రబాబు దృష్టికి తీసుకెళ్లి అమృత్ పథకాన్ని పూర్తిచేస్తే చిలకలూరిపేటకు శాశ్వతంగా మంచినీటి సమస్య పరిష్కారమయ్యే అవకాశం ఉందన్నారు. నాటి అవినీతిమంత్రి విడదల రజనీకి 6నెలల ముందు చెరువుకు నీళ్లు పెట్టడం కూడా చేతకాలేదన్నారు. నాటి అశ్రద్ధ, అలసత్వం కారణంగానే స్థానికులకు మంచినీళ్లు లేవు, పారిశుద్ధ్యం, చివరకు వీధిదీపాలు కూడా లేకుండా పోయాయన్నారు. మంత్రిగా ఉండి ఇంత ఘోరంగా వైఫల్యం చెందినటువంటి అసమర్థపు అవినీతి మంత్రి అని ఎద్దేవా చేశారు. పారిపోయిన వారి గురించి మాట్లాడటం కూడా వృథా అని అభిప్రాయపడ్డారు. ఈ సందర్భంగానే చంద్రబాబు మొదటి నెల రోజుల పాలన సూపర్ హిట్ అన్న ప్రత్తిపాటి మేనిఫెస్టోలో ఏదైతే చెప్పారో దానికి అనుగుణంగా అమలు చేస్తారన్నారు. ప్రతిపక్షాలు చెప్పినట్లు చెప్పిన మాటకు భిన్నంగా ఉండే అవకాశం లేదన్నారు. దశలవారీగా సూపర్ సిక్స్ హామీలను నెరవేర్చడం జరుగుతుందన్నారు. చంద్రబాబు ఇచ్చిన మాటను కూడా నిలబెట్టుకుంటారని తెలిపారు. 11 స్థానాలకు పరిమితమైన వారిని శాశ్వతంగా కనుమరుగయ్యే విధంగా ఇచ్చిన మాట మీద నిలబడి అమలు చేసేందుకు చంద్రబాబు ప్రభుత్వం ఉంటుందన్నారు.

## జిల్లా కలెక్టర్ కు పిడిపై ఫిర్యాదు చేసిన

# ఉపాధి హామీ ఉద్యోగులు



**బ్యూరో పెన్ పవర్, ప్రకాశం జూలై 15**

డ్వామా పీడీ అర్జునరావు ఉద్యోగుల పట్ల హేళనగా మాట్లాడుతూకించ పరిచేలా మనోభావాలు దెబ్బతినేలా మాట్లాడుతున్నారని కలెక్టర్ కి అర్జీ అందచేశారు. ప్రకాశం జిల్లా నందు మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం నందు గత 18 సంవత్సరాలుగా పని చేస్తున్న ఉద్యోగులమైన మేము అత్యంత ఆవేదనతో మీకు తెలుపుకుంటున్నామని అన్నారు. ప్రకాశం జిల్లాలో, జిల్లా నీటి యాజమాన్య సంస్థ నందు ప్రస్తుతం ప్రొటెక్ట్ డైరెక్టర్గా పనిచేయుచున్న బి. అర్జున్ రావు నియమితులైన (మార్చి, 2024) తొలి రోజు నుండి జిల్లాలోని అందరూ ఉద్యోగులును నోటికి ఇష్టం వచ్చినట్లు మాట్లాడుతూ, జిల్లా, మండల స్థాయి సిబ్బంది మానోబావాలను, పనిపట్ల అంకిత భావాన్ని కించపరచడం, పని విషయంలో తనకు అవగాహన లేక సిబ్బంది కి ఏమి చేతకాదు అని హేళనగా మాట్లాడటం, క్రింది. సిబ్బంది దగ్గర మండల స్థాయి అధికారులనుకించ పరుస్తూ అసహనం గురి చేస్తూ వేదించుచున్నారు అని తెలిపారు. అంతేగాక ప్రతి క్లస్టర్ పరిధిలో ప్రగతి పేరిట సమీక్ష సమావేశాలు ఏర్పాటుచేసి ప్రతి మండలం నుండీ నెలకు లక్ష రూపాయలు తనకు మామూళ్ళు ఇవ్వాలని హెచ్చరించడం, లేని పక్షంలో వారిని టార్గెట్ చేసి సమావేశాల నందు, టెలి కాన్ఫరెన్స్ నందు సిబ్బందిని సస్పెండ్ లేదా ఉద్యోగం నుండి తొలగించుతానని బయపెట్టి డబ్బులు వసూలు చేయుచున్నారు అని ఫిర్యాదు చేశారు. అంతేగాక ప్రతి మండలం వర్క్ విజిట్ పేరిట వెళ్ళడం లక్ష రూపాయలు వసూలు చేయడం జరిగింది అని తెలిపారు. ఫీల్డ్ విజిట్ లకు వచ్చే ముందు నేరుగా మండల స్థాయి సిబ్బందికి నేరుగా ఫోన్ లేదా వాట్సప్ కాల్ ద్వారా పిడి ఫోన్ చేసి తన పర్సనల్ స్టాప్ ద్వారా ఫోన్ చెప్పించి డబ్బులు రెడీ చేసుకోమని ఆదేశాలు ఇవ్వటం జరిగినది అన్నారు. దీనిలో భాగంగా ఇప్పటివరకు సిబ్బందిని బయపెట్టి గత నాలుగు నెలల్లోనే రెండు కోట్ల రూపాయలు అక్రమ సంపాదనతో జిల్లాలోనే పేరు సంపాదించి అందరు జిల్లా అధికారుల నోళ్ళలో నానుతూ పాపపు సొమ్మే ధ్యేయంగా బతుకు తున్నారు. అంతేగాక తన కోరికలకు, ఇంటి అవసారాలకు కావలసిన వస్తువులను ఫోన్ చేసి తెప్పించుకుంటున్నారు అని తెలిపారు. లేని పక్షంలో మమ్ములను హీనంగా మాట్లాడుతున్నారు అని వాపోయారు. పై విషయాలను తమరు క్షేత్ర స్తాయిలో మీరు గాని, మీకు నచ్చిన అధికారులతో గాని విచారించి ఇక్కడ ఉదాహరించిన అతి కొన్ని విషయాలలో ఎటువంటి అసత్యాలు ఉన్నా కూడా జిల్లాలోని అందరు ఉపాధి సిబ్బంది ని బాధ్యుతులుగా చేయవచ్చును. కావున జిల్లా ఉపాధి సిబ్బంది అందరూ కూడా ముక్త కంఠంతో తమరిని విన్నవించుకోనుట ఏమనగా ప్రకాశం జిల్లా ప్రాజెక్ట్ డైరెక్టర్ బి. అర్జున్ రావు నుండి జిల్లాను విముక్తి చేసి ఉపాధి పథకాన్ని బతికించాలని, మరింత మందికి ఉపాధి ఫలాలను అందించాలనే సిబ్బంది మనోభావాలను, మనశ్శాంతిని కల్పిస్తారని, మా సిబ్బంది లోని తప్పులను పొరబాట్లను బేరీజు వేసుకొని మన ప్రభుత్వ లక్ష్యాల మేరకు పనిచేసే మనోధైర్యాని మీరు అతి తక్కువ కాలంలో కల్పించాలని జిల్లా కలెక్టర్ ను కోరారు.

## దమేరియా డెంగీ వ్యాదులపై అవగాహన





**పొన్నలూరు పెన్ పవర్ జులై 15**

పొన్నలూరు ప్రాథమిక ఆరోగ్య కేంద్రం నందు డయేరియా డెంగ్యూ వ్యాదూలపై సోమవారం నాడు అవగాహన ర్యాలీ కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా వైద్య అధికారి డాక్టర్ కృష్ణ చైతన్య కొన్ని ముఖ్యమైన అంశాలు తెలియజేశారు. గ్రామాలలో ప్రతి ఇంటిలో ఉన్న ఐదు సంవత్సరలోపు పిల్లలందరినీ డయేరియా నుంచి కాపాడుకోవడానికి వ్యక్తిగత పరిశుభ్రత,ఆహార శుభ్రత, మరియు నీటి శుభ్రత పాటించాలని తెలియజేశారు. ముఖ్యంగా ప్రతి తల్లి వ్యక్తిగత పరిశుభ్రత పాటించి బిడ్డలకు ఆరు మాసాల వరకు కేవలం తల్లిపాలు మాత్రమే తాగించాలని ఇలా పాటించడం ద్వారా వ్యాధి నిరోధక శక్తి పెరిగి ఈ డయేరియా ను నియంత్రించడంలో ప్రముఖమైన పాత్ర వహిస్తుందని అన్నారు. డెంగ్యూ వ్యాధిని నియంత్రించడంలో భాగంగా ఫ్రైడే ను డ్రైడేగా పాటించడంలో భాగంగా ప్రతి ఇంట్లో ఉన్న రోళ్ళు, తొట్లు, వాడిన కొబ్బరిబోండాలు, కూలర్ మరియు వాడని టైర్లలో నీరు నిలవకుండా చూడటం ద్వారా డెంగు కు సంబంధించిన దోమ లార్వా పెరుగుదలకు కళ్ళెం వేసినట్టుందని అన్నారు. కాబట్టి ప్రతి కుటుంబ సభ్యులు ఈ వర్షాకాలం అయిపోయేంతవరకు కూడా అందరూ ఈ సీజన్లో వ్యాధులను ఎదుర్కోవడంలో అజాగ్రత్తగా ఉండవద్దు. మా సిబ్బంది చెప్పే సూచనలు పాటించాలని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ కృష్ణ చైతన్య , డాక్టర్ రవికిరణ్ , సిహెచ్ఓ సుబ్బారావు, సూపర్వైజర్లు సురేష్ బాబు, శ్రీనివాసరావు, జ్యోతి, సుజాత మరియు ఏఎన్ఎంలు ఎమ్మెల్ హెచ్ పి లు, ఆశా కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## రాత్రి 9 గంట ల కు గిద్దలూరు పోరు మామిళ్ల మధ్య నడిచే ఆర్టీసీ బస్సు ను పునరుద్ధరించాలి



**పెన్ పవర్ గిద్దలూరు జూలై 15**

గిద్దలూరు ఆర్టీసీ పరిధిలోని గిద్దలూరు పోరు మామిళ్ల మధ్య రాత్రి 9 గంటల సమయంలో నడిచే ఆర్టీసీ బస్సు ను పునరుద్ధరించాలని పలు గ్రామాల ప్రజలు గిద్దలూరు శాసన సభ్యులు ముత్తు ముల అశోకరెడ్డి కి విన్నవించుకున్నారు. గిద్దలూరు నుండి పొరుమామిల్ల కు వయా కలసపాడు మీదుగా రాత్రి 7 గంటల తరువాత ఆర్డినరీ బస్సు లు లేకపోవటంతో గిద్దలూరు పోరు మామిళ్ళ మధ్య గ్రామాల ప్రజలు తీవ్ర అసౌకర్యానికి గురవుతున్నారు. గిద్దలూరు పొరుమామిల్ల మధ్య అనేక గ్రామాల ప్రజలు వైద్య సేవల నిమిత్తం కర్నూలు, గుంటూరు, నంద్యాల వైద్యశాల ల కు వైద్యం కోసం వెళ్లి వచ్చే ప్రయాణికులకు రాత్రి సమయంలో ఆర్టీసీ బస్సులు లేకపోవడంతో ఆయా గ్రామాల ప్రజలు తీవ్ర అసౌకర్యం కు గురవుతున్నారు. గిద్దలూరు పోరు మామిళ్ళ మధ్య లో ఆదిమూర్తి పల్లి,ఉయ్యాలవాడ, దొద్దంపల్లి, సంజీవరాయుని పేట,తదితర గ్రామాల ప్రజలు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నార ని ఆయా గ్రామాల ప్రజలు ఎమ్మెల్యే అశోకరెడ్డి కి వివరించారు. కాకుండా కడప జిల్లా కలసపాడు వరకు కూడా ఈ బస్సు లే దిక్కని పేర్కొన్నారు. ప్రయాణికుల అవసరాలను దృష్టిలో పెట్టుకొని గిద్దలూరు ఆర్టీసీ డిపో నుండి రాత్రి 9 గంటల కు పోరు మామిళ్ళ కు,పోరు మామిళ్ళ నుండి ఉదయం 5 గంటల కు గిద్దలూరు కు బస్సు సౌకర్యం కల్పించే విధంగా చూడాలని వారు ఎమ్మెల్యే అశోకరెడ్డి ని కోరారు. ఎమ్మెల్యే అశోకరెడ్డి స్పందించి గిద్దలూరు ఆర్టీసీ డిపో అధికారుల తో సంప్రదించి సమస్య పరిష్కారానికి కృషి చేస్తానని హామీ ఇచ్చారు.

## మాంసం దుకాణాలను తొలగించండి

**భట్టిప్రోలు పెన్ పవర్ జూలై 15**

నివాస ప్రాంతాల సమీపంలో,జంతువ ధను నిషేధించి చుట్టుప్రక్కల నివాసం ఉంటున్న ప్రజలకు ఊరట కలిగించాలని పురం రామకృష్ణ తో పాటు పలువురు, భట్టిప్రోలు తహసిల్దారు కు వినతి పత్రం అందించారు. భట్టిప్రోలు బస్టాండు మార్కెట్ రోడ్డులో కుటుంబాలు నివాస ప్రాంతాల సమీపంలో చికెన్ స్టాల్ మటన్ స్టాల్ ను పెట్టి ప్రజలను పలు ఇబ్బందులకు గురి చేస్తున్నారని ఆ ప్రాంతవాసులు పలువురు తాసిల్దార్ కి వినతి పత్రం అందించారు. దీనిపై వెంటనే చర్యలు చేపట్టి దుకాణాలను కట్టడి చేయాలని వారు కోరారు.

## ఘనంగా దామచర్ల

# ఆంజనేయులు జయంతి



**పొన్నలూరు , పెన్ పవర్ జూలై 15**



దివంగత మాజీ మంత్రి, తెలుగుదేశం నాయకులు దామచర్ల ఆంజనేయులు జయంతి వేడుకలు సోమవారం నాడు ఘనంగా జరిగాయి మండల కేంద్రమైన పొన్నలూరు గ్రామంలోని స్థానిక ఎన్టీఆర్ కూడలి వద్ద వున్న దామచర్ల ఆంజనేయులు జయంతి వేడుకలు దామచర్ల సత్య ఘనంగా నిర్వహించారు. మాజీ ముఖ్యమంత్రి, తెలుగుదేశం పార్టీ వ్యవస్థాపకులు ఎన్ టి రామారావు,దామచర్ల ఆంజనేయలు మండల పార్టీ మాజీ అధ్యక్షులు మండవ పుల్లయ్య విగ్రహాలకు పూలమాలలు వేసి నివాలులర్పించారు. అనంతరం పార్టీ కార్యాలయం వద్ద కేక్ కట్ చేశారు. ఈ సందర్భంగా దామచర్ల సత్య మాట్లాడుతూ కొండపి నియోజకవర్గం అభివృద్ధి పయనంలో సాగిందంటే అది దామచర్ల ఆంజనేయులు పుణ్యం అని అన్నారు. కొండపి నియోజకవర్గంలో పొన్నలురు మండలంతో ఎన్నో సంబందాలు ఉన్నాయని అన్నారు. ఆయా నాయకుల ఆశయాలను సఫలం చేయడమే తెలుగుదేశం పార్టీ నాయకుల కర్తవ్యమని వారు చెప్పారు ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు అనుమాలు సాంబశివరావు, మాజీ అధ్యక్షులు మండవ ప్రసాద్ ,కర్ణ కోటిరెడ్డి, పిల్లి నారాయణ రెడ్డి, పల్లపోతు రమేష్, మండవ మురళి, కంటూ గోపి,నరసింహారవు, వెంకటేశ్వర్లు,కార్యకర్తలు అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

## సమస్యల పరిష్కారమే లక్ష్యం

### శాసనసభ్యులు ఉగ్ర





**కనిగిరి ఆర్సీఇంచార్జ్, పెన్ పవర్, జులై 15**

సమస్యల పరిష్కారమే తన లక్ష్యమని శాసనసభ్యులు డా. ముక్కు ఉగ్ర నరసింహారెడ్డి అన్నారు. సోమవారం పట్టణంలోని 1వ వార్డులో మీతో – మీ ఎమ్మెల్యే కార్యక్రమంలో భాగంగా ఆయన పలు ప్రాంతాలలో పర్యటించారు. ఈసందర్భంగా శాసనసభ్యులు డా. ముక్కు ఉగ్రనరసింహ రెడ్డి మాట్లాడుతూ ప్రజలు తాము ఎదుర్కొంటున్న సమస్యలను తెలియజేయాలని కోరారు. వార్డులో నెలకొని ఉన్న విద్యుత్ లో వోల్టేజ్, నీటి సమస్య, తదితర సమస్యలను స్థానికులు శాసనసభ్యులు డా. ముక్కు ఉగ్ర నరసింహారెడ్డికి తెలియజేశారు. కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ నాయకులు వివిఆర్ మనోహర్ రావు, తమ్మినేని శ్రీనివాసరెడ్డి, రాచమల్ల శ్రీనివాసులురెడ్డి, నాగూర్, ఫిరోజ్, నారాయణ తదితరులు పాల్గొన్నారు.

# పల్లెలు ప్రగతి బాట పట్టేందుకు

# డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ కృషి...

### వైసీపీ పాలనలో పంచాయతీలు నిర్వీర్యం..

### జనసేన పార్టీ సెంట్రల్ ఆంధ్ర కో-కన్వీనర్ పెంటేల బాలాజి

**చిలకలూరిపేట పెన్ పవర్ ప్రతినిధి జూలై 15**



'గ్రామాలే దేశానికి పట్టుగొమ్మలు' అని మహాత్మాగాంధీ అన్నారని, అటువంటి గ్రామాలను వైసీపీ ప్రభుత్వం నిర్వీర్యం చేస్తే, కూటమి ప్రభుత్వం ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ ఆధ్వర్యంలో ముందంజలో నిలిపేందుకు కృషి చేస్తున్నారని జనసేన పార్టీ సెంట్రల్ ఆంధ్ర కో-కన్వీనర్ పెంటేల బాలాజి చెప్పారు. సోమవారం ఆయన కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో బాలాజి మాట్లాడుతూ గ్రామాలు అభివృద్ధి సాధిస్తేనే దేశాభివృద్ధి సాధ్యమని, . అక్షరాస్యత, పరిశుభ్రత, స్వచ్ఛత, మద్యానికి దూరంగా ఉండటం, మౌలిక వసతుల కల్పన ద్వారా గ్రామాలు త్వరగా అభివృద్ధి సాధిస్తాయని ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ విశ్వసిస్తున్నారని, ఆ దిశగా అడుగులు వేస్తున్నారని వివరించారు. రానున్న రోజుల్లో గ్రామాల రూపురేఖలే మారిపోనున్నాయని ఆశాభావం వ్యక్తం చేశారు.

**వైసీపీ పాలనలో పంచాయితీలు నిర్వీర్యం..**

గత ప్రభుత్వ పాలనలో పంచాయతీలన్నీ నిధుల లేమితో అల్లాడాయని వివరించారు. పంచాయతీలకు రావాల్సిన నిధులు సక్రమంగా రాకపోవడం ఒక ఎత్తయితే, ధర్మంగా పంచాయతీలకు చెందాల్సిన వాటాలను సైతం గత ప్రభుత్వం ఇవ్వలేదని అన్నారు. గ్రామాల నుంచి నిధులు మళ్ళించారు తప్ప పైసా ఇచ్చింది లేదన్నారు. మరోపక్క పంచాయతీలకు కేంద్రం నుంచి రావాల్సిన ఆర్థిక సంఘం నిధుల్ని కూడా దారి మళ్లించారని గుర్తు చేశారు.. ఫలితంగా పంచాయతీలు పూర్తిగా నిర్వీర్యం అయ్యే పరిస్థితి వచ్చిందన్నారు. పంచాయతీలకు వివిధ శాఖల నుంచి రావాల్సిన వాటాలను కూడా గత ఐదేళ్లుగా ఇవ్వలేదని చెప్పారు. ఇసుక సీనరేజీ, గనుల సీనరేజీ, రిజిస్ట్రేషన్ వాటాలు, లేబర్ పన్నుల వాటా అలాగే ఇతర శాఖల నుంచి కూడా పంచాయతీలకు చట్టపరంగా రావాల్సిన ఏ నిధులు కూడా గత పాలనలో అందలేదన్నారు. నిబంధనల ప్రకారం పంచాయతీలకు ఆయా పంచాయతీల్లోని జనాభాను అనుసరించి రాష్ట్ర ప్రభుత్వం నిధులు అందించి, అలాగే వివిధ శాఖలువారిగా వాటాలను స్థానిక పంచాయతీలకు ఇచ్చి, ఈ నిధులతోపాటు కేంద్రం నిధులు, సాధారణ నిధులు కలిసి పంచాయతీలను అభివృద్ధి పథంలో నడిపించటానికి డిప్యూటీ సీఎం చర్యలు తీసుకుంటున్నారని వెల్లడించారు.

## వైద్యశాల కాంపౌండ్ లో ఉన్న మూత వేసిన 2 గేట్లను ఎత్తివేయాలి

**పెద్దదోర్నాల పెన్ పవర్ జూలై 15**

పట్టణంలోనిప్రాథమిక ఆరోగ్య కేంద్రం ప్రభుత్వ వైద్యశాలకు వైద్యం కోసం రోగులు వెళ్లాలంటే అనేక ఇబ్బందులు పడుతున్నారు. వైద్యశాల కాంపౌండ్ గోడకు గతంలో 2గేట్లు ఉన్నాయి. గేట్లు మూత వేసి షాప్ లు పెట్టుకున్నారు, ఆ షాపులను తొలగించి ఆ రెండు గేట్లను ఓపెన్ చేయించాలని సూపరెండెంట్ డాక్టర్ మహేశ్వరి గారికి మండల నాయకులు వినతి పత్రం ఇవ్వడం జరిగింది. బట్టు సుధాకర్ రెడ్డి, కొప్పుల వెంకట సుబ్బారెడ్డి, బట్టు రమణారెడ్డి, మాజీ ఎంపీపీ జోగి వెంకటనారాయణ, పొందుగుల రామిరెడ్డి, బాలు నాయక్, తదితరులు పాల్గొన్నారు.



On behalf of Printed, Published and owned by GANTYADA APPA RAO, H.NO: 46-130-1535, Plot No :51, Beside B.V. Subbaiah School, Pernamitta, Ongole -523225, Printed by GANTYADA APPARAO, Printed At SRI SAI GANGA PRINTERS AND PUBLISHERS, H.NO: 46-130-1535, Plot No :51, Beside B.V. Subbaiah School, Pernamitta, Ongole, Andhrapradesh-523225, And Published at H.NO: 46-130-1535, Plot No :51, Beside B.V. Subbaiah School, Pernamitta, Ongole, Andhrapradesh-523225, Editor: G.APPARAO, Mobile : 9059465965, RNI : APTEL/2014/58046 e-mail:penpower9@gmail.com